TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 66 సోమవారం, మార్చి 30, 2026 , పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారను, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

## కన్నవారికి అండగా ఉండేందుకు

# కొత్త చట్టం



- ‘తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత’ బిల్లుకు ఆమోదం
- తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు
- 2026 ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఇలాంటి చట్టం లతీసుకొచ్చామని వెల్లడి
- సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని ఆవేదన
- రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం “తల్లిదండ్రుల సంరక్షణ – ఉద్యోగుల బాధ్యత బిల్లు”ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది.వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది : పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారన్న రేవంత్ రెడ్డి, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చామని అన్నారు. మన దేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చామని, వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉందని, కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదని తెలిపారు.ఈ బిల్లుకు అందరూ మద్దతు ఇవ్వాలి : సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరి స్తున్నారని, ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్తింటికి వెళ్లిన ఆడపిల్లలు తల్లిదండ్రుల బాగోగులు చూడలేని పరిస్థితులు ఉన్నాయని, తాము తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదని, ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను చూసుకోలేనోడు – సమాజంలో బతకడానికి వీల్లేదని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చామని, అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం ప్రసంగం అనంతరం తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.“పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదు వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే చట్టం తీసుకొచ్చాం. మనదేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయి. జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చాం. వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉంది. కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. మేం తెచ్చిన చట్టం ప్రభ ుత్వ ఉద్యోగులకే కాదు. ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుంది. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి. తల్లిదండ్రులను చూసుకోలేనోడు సమాజంలో బతకడానికి వీల్లేదు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసకువచ్చాం, అందరూ మద్దతు ఇవ్వాలి” – రేవంత్ రెడ్డి, సీఎం

## తెలంగాణ అసెంబ్లీలో

# గందరగోళం

హైదరాబాద్, మార్చి 29:

తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ నేతలు సభలో నిరసనలు చేపట్టారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. విపక్షాల నినాదాల మధ్యే ప్రభుత్వం 2 బిల్లులు ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ నేతలు సభలో గందరగోళం సృష్టించటంపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ అంశంపై ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు. సీఐడీ దర్యాప్తునకు ఆదేశించిన తర్వాత హౌస్ కమిటీ ఎందుకు? అని ప్రశ్నించారు.సీఐడీ కంటే పెద్ద సంస్థ ఉంటుందా? అని కూడా మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ దగ్గర ఆధారాలు ఉంటే సీఐడీకి ఇవ్వొచ్చని అన్నారు. నిరసనలతో సభను అడ్డుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ. .‘తల్లిదండ్రుల సంరక్షణ కోసం బిల్ పెడుతున్నాం. తల్లిదండ్రులపై బాధ్యత ఉండాలని బిల్ పెడుతు న్నాం. సభ సజావుగా నడవకుండా బీఆర్ఎస్ సభ్యులు అడ్డుకుంటున్నారు.




తల్లిదండ్రుల సంరక్షణ బీఆర్ఎస్ సభ్యులకు అవసరం లేదా?’ అని మంత్రి ప్రశ్నించారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పిన బీజేపీ ఎమ్మెల్యేరాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై ప్రభుత్వం సీఐడీ దర్యాప్తునకు ఆదేశించినందుకు బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. సీఐడీతో పాటు హౌజ్ కమిటీ కూడా వేయాలని కోరారు. లేదంటే బీఆర్ఎస్ నేతలు గొడవ చేస్తారని, మీరు బిల్లు అమోదం తెలుపుకుంటారని అన్నారు. దీంతో ప్రజలకు ఎలాంటి లాభం ఉండదని చెప్పుకొచ్చారు.

# బ్లాక్‌మెయిల్

## రాజకీయాలు చేస్తున్నారు

- బీఆర్ఎస్ నేతలపై భట్టి విక్రమార్క ఫైర్

హైదరాబాద్, మార్చి 29: బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. నాయకులను బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని అన్నారు. పదేళ్లు హౌస్ కమిటీ లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ తాము సభను అడ్డుకోలేదని చెప్పారు. నిన్నటి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభను పదే పదే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు జరగాలనుకున్నట్టు సభ జర గదని స్పష్టం చేశారు.అసెంబ్లీలో భట్టి విక్ర మార్క తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. ‘వృద్ధ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చే బిల్లుపై మాట్లాడమంటే అల్లరి చేస్తున్నారు. స్పీకర్‌కు నోటీస్ ఇవ్వకుండా మంత్రి పేరు తీయడమే తప్పు. సీబీ సీఐడీకి ఇచ్చిన తర్వాత కూడా అల్లరి ఎందుకు. చప్పట్లు కొట్టుకుంటూ సభను అంగడిలా మార్చకండి. గతంలో వేసిన హౌస్ కమిటీలతో ఏం సాధించారు. పదేళ్లలో మీరు వేసిన హౌస్



కమిటీల రిపోర్ట్ సభలో పెట్టారా?. బీజేపీ సలహా మేరకు కాళేశ్వరం విచారణ సీబీఐకి అప్పగిస్తే ఏం జరిగింది. బీఆర్ఎస్ నేతలు సభను జరగనివ్వొద్దన్న ఎజెండాతో వచ్చారు. ప్రజలకు మేలు జరగొద్దని వారు అనుకుంటున్నారు. ధరణి పేరిట అనాడు వందల ఎకరాల భూములను తమ వారి పేర్ల పైకి బదలాయించుకున్నారు. వాటిపై హౌస్ కమిటీ వేయండి’ అని అన్నారు.

## కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించింది

# మీరు వ్యాట్ తగ్గించండి

హైదరాబాద్ : ఇజ్రాయెల్, అమెరికా – ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని తగ్గించింది. ఇదే నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలపై భారం పడకుండా రాష్ట్రాలు కూడా వ్యాట్‌ను తగ్గించుకోవాలి అని బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఎల్పీజీ, పెట్రోలు, డీజిల్ నిల్వలపై తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించేందుకు హైదరాబాద్ లోని సీజీఐ టవర్స్‌లో కిషన్‌రెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ గ్యాస్ సమస్యలపై వస్తున్న వదంతులను ప్రస్థావించారు.వ్యాట్ ఎందుకు తగ్గించరు : పెట్రోలు, డీజిల్‌పై దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రం వ్యాట్ విధిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గత పన్నెండేళ్లగా ఇది 35.20 శాతంగా ఉంటోందని తెలిపారు. గతంలో పాలించిన కేసీఆర్? ప్రజాపాలన అంటూ డప్పు కొట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీ దీనిలో ఒక్కపైసా కూడా వ్యాట్‌ను తగ్గించలేదని వెల్లడించారు. మన పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 31 శాతంగా విధిస్తుండగా, మహారాష్ట్రలో 26 శాతం, కర్ణాటకలో 29 శాతంగా ఉన్నాయని ప్రస్థావించారు. అయితే తెలంగాణలో మాత్రం ఎందుకని 35.20 శాతం విధిస్తున్నారు దీనిని ఎందు తగ్గించడం లేదు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.ఆందోళన వద్దు : రాష్ట్రంలో పుష్కలంగా ఎల్పీజీ, పెట్రోలు, డీజిల్ నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. చమురు సంస్థలు పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీలకు మూడు రోజుల పాటు




క్రెడిట్ సౌకర్యాన్ని ఇస్తున్నారని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మొద్దని ప్రస్థావించారు.లాక్‌డౌన్ వదంతులను నమ్మొద్దు : దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించనున్నారనే వదంతులను నమ్మొద్దని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి మోదీ లోక్‌సభలో మాట్లాడిన మాటల్లో సారాంశాన్ని పూర్తిగా అర్థం చేసుకోకుండా లాక్?డౌన్? విధిస్తున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వేల సంఖ్యలో పోస్టు అప్‌లోడ్ చేశారని వెల్లడించారు. మన దేశానికి రావాల్సిన చమురు, గ్యాస్‌ను సకాలంలో తెప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ఈ సమస్యపై పర్యవేక్షిస్తుని తెలిపారు. ప్రజలు ఎల్పీజీ, పెట్రల్ డీజిల్‌లను పొదుపుగా వినియోగించాలని సూచించారు.

## మాజీ కారు డ్రైవర్ కుమారుడికి

# టికెట్ ఇచ్చిన విజయ్




చెన్నై:త్వరలో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆదివారం ప్రకటించారు తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీ అధినేత విజయ్.ఈ క్రమంలో టీవీకే అభ్యర్థుల జాబితా రిలీజ్– తన మాజీ కారు డ్రైవర్ కొడుకుకి టికెట్ ఇచ్చిన విజయ్ ఈ క్రమంలో తన మాజీ కారు డ్రైవర్, ప్రస్తుతం పీఏ రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌కు టికెట్ ఇచ్చారు. దీంతో రాజేంద్రన్, అతని కుమారుడు శబరినాథన్ వేదికపైనే కన్నీళ్లు పెట్టుకోగా, విజయ్ వారిని సముదాయించారు. ఆ సమయంలో విజయ్ కూడా కాస్త ఎమోషన ల్ అయ్యారు. కాగా, శబరినాథన్‌కు విజయ్ విరుగంబాక్కం టికెట్‌ను కేటాయించారు.

## మంత్రి పొంగులేటిని

# తొలగించాల్సిందే

హైదరాబాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ స్కామ్ బయటపడడంతో ప్రభుత్వం బిత్తరపోయిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అక్రమం జరగడం వాస్తవమేనని ముఖ్యమంత్రి ఒప్పుకున్నా రని, అయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆ అవినీతిలో తనకు కూడా వాటా ఉన్నందునే ముఖ్యమంత్రి చర్య తీసుకో వడం లేదా అని ప్రశ్నించారు .రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి 2020 నుంచి 2022 వరకు పొంగులేటి చైర్మన్‌గా ఉన్నారని, సీఎం మాత్రం ఆ కంపెనీ పొంగులేటి దూరపు బంధువులదని చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రెండున్నర ఏళ్లుగా ప్రజలకు పనికివచ్చే ఒక పని కూడా చేయలేదని, అవినీతికి పాల్పడిన మంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. మైనింగ్ పేరిట రాష్ట్రంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కోకాపేట్‌లోని భాగ్యలక్ష్మి మైనింగ్



ముఖ్యమంత్రి బంధువులదని అన్నారు వేల కోట్ల అవినీతి చేయకపోతే ఎందుకు సభను వాయిదా వేసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు . 280 ఎకరాలను తమ ప్రభుత్వం ఎల్ అండ్ టీ కంపెనీకి లీజుకు ఇచ్చిందని, ఆ భూమిని కూడా కొట్టేయడానికి దండుపాల్యం బ్యాచ్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎల్ అండ్ టీ సీఎఫ్‌ఓను జైలులో వేస్తామని బెదిరించారని అన్నారు. ఇది పెద్ద కుంభకోణమని, ప్రభుత్వం వినకపోతే గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. మంత్రి పొంగులేటిని పదవి నుంచి తొలగించాల్సిందేనని డిమాండ్ చేశారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో

# పుట్టిన పార్టీ టీడీపీ



అమరావతి: తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ శక్తి మాత్రమే కాదని, అది తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన ఒక గొప్ప వ్యవస్థ అని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అనేక చారిత్రాత్మక రికార్డులు నెలకొల్పామని ఆయన గుర్తుచేశారు. తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ‘సామాన్య కార్యకర్తలను, వెనుకబడిన వర్గాల వారిని గుర్తించి వారిని చట్టసభలకు పంపించిన ఘనత టీడీపీ కే దక్కుతుంది. ‘పేదవాడికి పట్టెడన్నం పెట్టాలి.. వారు గౌరవంగా బతకాలి’ అన్న నందమూరి తారక రామారావు ఆశయమే పార్టీకి పునాది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజకీయంగా బలోపేతం చేసిందీ పార్టీ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలు ఇప్పటికీ దేశంలోని అనేక రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచాయి. ఇకపై ‘మూడు ముక్కలాట’ ఉండదు. ఏపీకి అమరావతి ఒక్కటే రాజధాని. అనుభవంతో, భవిష్యత్తులో అమరావతిని హైదరాబాద్‌ను మించిన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. రాజధాని అభివృద్ధిని అడ్డుకునే శక్తులను, వ్యతిరేకించే వారిని ఇక్కడకు రాకుండా అడ్డుకోవాలి’ అని అన్నారు.

## యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా భారతీయులు


# ఐక్యంగా ఎదుర్కొంటారు



న్యూ ఢిల్లీ :పశ్చిమాసియా యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా 140 కోట్ల మంది భారతీయులు ఐక్యంగా ఎదుర్కొంటారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిస్సందేహంగా ఇది సవాల్‌తో కూడిన సమయమేనని ఆయన తెలిపారు. ఈతరుణంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వదంతులనూ నమ్మొద్దని దేశ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం రోజు 132వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో భారత ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు.పశ్చిమాసియా ప్రాంతం అనేది ఇంధన వనరుల సప్లైలకు ప్రధాన నెలవు అని, అక్కడ జరుగుతున్న యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ సంక్షోభం ప్రధాని మోదీ ఏర్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలతో ఉన్న బలమైన సంబంధాల వల్ల ఈ సవాళ్లను భారత్ నిబద్ధతతో ఎదుర్కొంటోందని మోదీ తెలిపారు. గత కొన్ని దశాబ్దాల వ్యవధిలో భారత్ ఏర్పర్చుకున్న అంతర్జాతీయ సంబంధాలు, వివిధ దేశాలు అందిస్తున్న సహకారం వల్ల ఈ సవాళ్లను ఎదుర్కొనే స్థితిలో భారత్ ఉందన్నారు.గల్ఫ్ దేశాలకు నా ధన్యవాదాలు‘భారత్‌కు సమీపంలోనే గత నెల రోజులుగా భీకర యుద్ధం జరుగుతోంది. భారత్‌లోని లక్షలాది కుటుంబాల బంధువులు ఆ పశ్చిమాసియా ప్రాంత దేశాలలో నివసిస్తున్నారు. ప్రత్యేకించి గల్ఫ్ దేశాల్లో వాళ్లంతా ఉద్యోగాలు చేస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న 1 కోటి మందికిపైగా భారతీయులకు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నందుకు అక్కడి ప్రభుత్వాలకు నా ధన్యవాదాలు’ అని మోదీ తెలిపారు.

# ఓణీల ఫంక్షన్ లో చిన్నారిని ఆశీర్వదించిన... మల్లెలమడుగు పంచాయతీ పాలకవర్గం

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) అశ్వాపురం**
అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఓణీల అలంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు కుమార్తెకు సంబంధించిన ఈ వేడుకకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించేందుకు బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రముఖులు తరలివచ్చారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చిరంజీవిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో ఆనందకర వాతావరణం నెలకొంది. చిన్నారికి అందరూ దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై కార్యక్రమం



నిర్వహించడంతో వేడుక మరింత ఆకర్షణీయంగా మారింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాడిద మహేష్, దండి రాములు, కొమరం శీను, ఉడతల నాగమణి, కమటం సరిత, పూజిత, కత్రం కీర్తి తదితరులు పాల్గొన్నారు. వారు చిన్నారిని ఆశీర్వదించి తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. గ్రామ ప్రముఖులు కూడా హాజరై వేడుకకు శోభ తీసుకువచ్చారు. అంతేకాకుండా చిన్నారికి కూలర్‌ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుక గ్రామంలో సంతోషకర వాతావరణాన్ని నెలకొల్పింది.

## -తెలుగుదేశం పార్టీ 44వ్వ దినోత్సవంలోపాల్గొన్న టిడిపి నాయకుడు మధుసూదన్ రెడ్డి-



**నమస్తే భరత్,29/3/2026/**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మున్సిపాలిటీ నందు తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన పేదల దిశను మార్చిన పటేల్ పట్వారి వ్యవస్థలు మార్చి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన రెండు రూపాయల కిలో బియ్యం ప్రారంభించి పింఛన్లు ఇచ్చిన అరుదైన పాలకుడు నటసారభౌముడు పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి ఆంజనేయులు కృష్ణమూర్తి రంగప్ప వెంకటేశు తమ్మిరెడ్డి ఆంజనేయులు వాకిడి తిప్పన శేఖర్ గోపి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మధుసూదన్ రెడ్డి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ అటాక్ కమిటీ సభ్యులు

# దూస్ కల్ గ్రామ వయోజనులకు ఉల్లాస్-పరీక్ష






**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 29:**మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఈ పథకాన్ని విద్యాశాఖ, సెర్ప్ ఉమ్మడి బాగస్వామ్యంతో కొనసాగిస్తున్నారు. రెండు నెలల క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దూస్ కల్ గ్రామంలోని నిరక్షరాస్యులతో 15 నుంచి 20 మంది చొప్పున గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రామంలో మహిళా సంఘాల్లో అక్షరాస్యులైన వారిని వాలంటీర్లుగా ఎంపిక చేసి నిరక్షరాస్యుల గ్రూపులను కేటాయించి వారికి రాత్రిపూట చదువు చెప్పిస్తున్నారు. మహిళలందరూ ఆ తరగతులకు నిత్యం హాజరై వినియోగించుకోవాలని వారందరికీ కావల్సిన అభ్యాసనసామాగ్రిని అందించడంతో పాటు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి తన తరఫున ప్రత్యేక బహుమతులు ప్రోత్సాహకంగా అందిస్తానని దూస్ కల్ గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి ఆంజనేయులు ప్రకటించారు. ఇందులో భాగంగా ఉల్లాస్ శిక్షణార్థులకు ఈ రోజు ఆదివారం నాడు బడి ప్రాంగణంలో ప్రత్యేక పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 50 మంది మహిళలు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా సంఘాల సి.సి. మల్లేశం, ఉల్లాస్ కో ఆర్డినేటర్ సర్ఫరాజ్ అన్వర్, వి ఓ ఏ లు లక్ష్మి, ఫౌజియా, వాలంటీర్స్ శిరీష యాదమ్మ, జ్యోతిలు మరియు మహిళాసంఘాల మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## రంజి క్రికెట్ ప్లేయర్ అభినందించిన మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి..



**నమస్తే భారత్, 29=3=2026=**
మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బండ్లగేరికి చెందిన గణేష్ నిరుపేద వ్యవసాయ కుటుంబం చిన్నప్పటి నుండి క్రికెట్ ఆటతో పలువరి మన్ననలు పొందుతూ అందరిని అకార్షిస్తూ చక్కట్టి ఆటతో ఇటీవల జరిగిన రంజి ట్రోఫీలో మన హైదరాబాద్ టీం తరుపున సెలెక్ట్ అయ్యి ఆడడం జరిగింది అదేవిదంగా ఇంగ్లాండ్ కౌంటి క్రికెట్ లో ఆడి మంచి ప్రదర్శన కనబరుచడం జరిగింది.. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు మీడియా తో మాట్లాడుతూ పల్లె కెరటం గణేష్ ని అభినందిస్తూ ఇంకా మంచిగా ఆడి ఫ్యూచర్లో మన భారత టీం కు ఎంపిక కావాలని తమ వంతు సహకారం ఎప్పటికి ఉంటుందని గణేష్ కి సూచించరు..!!ద

# కార్యకర్తలే పార్టీ బలం -- సంక్షేమం, బలోపేతానికి కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిశానిర్దేశం
- కొందుర్గ్ మండల బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం







**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్29:**కొందుర్గ్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంక్షేమం, కార్యకర్తల అభ్యున్నతి ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలకమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు శక్తివంతమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు చేరువవుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సీనియర్ నాయకులు రెడ్డి నర్సింలు, రాజరామేశ్వర్ రెడ్డి, బంధులాల్, దర్గా రామచంద్రయ్య తదితరులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### మండల పట్టణ అధ్యక్షుడు మూడు విజయ్ కుమార్

**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పట్టణ అధ్యక్షుడు మూడు విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ.సందర్భంగా మాట్లాడుతూ. ఆదివారం మనందరికీ ఎంతో గర్వకారణమైన రోజు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. తెలుగుదేశం పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు అది ఒక శక్తి, ఒక శాసనం, ఒక క్రమశిక్షణకు ప్రతీక. ఈ పార్టీ స్థాపన నుంచే ప్రజల కోసం, సమాజం కోసం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తూ వస్తోంది. పార్టీ గొప్పతనం గురించి మాట్లాడితే. ప్రజల నమ్మకమే ఈ పార్టీ బలం. సాధారణ ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యలను ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కారం చూపించడం ఈ పార్టీ ప్రత్యేకత. నాయకత్వం ప్రజల మధ్య ఉండాలి అనే భావజాలంతో ముందుకు సాగింది. క్రమశిక్షణ విషయానికి వస్తే. తెలుగుదేశం పార్టీకి ఉన్న అత్యంత ముఖ్యమైన లక్షణం క్రమశిక్షణ. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం, పార్టీ నిర్ణయాలను గౌరవించడం, సమిష్టిగా పనిచేయడం ఈ పార్టీ విజయానికి మూలం. అందుకే ఈ పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని నిలబడగలిగింది. ఉమ్మడి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూస్త. గ్రామీణాభివృద్ధి, రహదారుల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, పేదలకు సంక్షేమ పథకాలు, విద్య మరియు వైద్య రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు. అల్ ఇవి తెలుగుదేశం పార్టీ పాలనలో సాధ్యమైన గొప్ప విజయాలు. రైతులకు మద్దతు, మహిళలకు అవకాశాలు, యువతకు ఉపాధి కల్పించడం వంటి అనేక రంగాల్లో పార్టీ చరిత్రాత్మక పాత్ర పోషించింది. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం నిలబడే పార్టీగా, అభివృద్ధి పథంలో నడిచే పార్టీగా తన ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా మనందరం ఒక సంకల్పం చేసుకోవాలి పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేసి, ప్రజల సేవలో ముందుండాలి.



# జై గోమాత గోపాల్స్ ఆధ్వర్యంలో గో సండే కార్యక్రమం వేదం నేర్చుకునే విద్యార్థులతో








**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 29:**షాద్ నగర్ లో మొదటిసారి గో సండే కార్యక్రమం శ్రీకృష్ణ గోశాల చౌడమ్మ గుట్ట షాద్ నగర్ లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది గోమాతల పైన అవగాహన కల్పిస్తూ పిల్లలు, పెద్దలు, యువత అందరు కలిసి గోశాల శుభ్రపరచడం జరిగింది శుభ్రపరచిన గోమయంతో విభూది తయారు చేయడం కోసం గోమాలడ్డులు చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో స్థానిక ఆవులని రక్షించడం మరియు గ్రామీణ జీవనోపాధి స్థిరంగా అభివృద్ధి చెందడం కోసం అవగాహన కల్పించడం జరిగింది. సహజ వైద్యం, పర్యావరణ పరిరక్షణ, గో ఆధారిత వ్యవసాయం, సహజ జీవన విధానం, ప్లాస్టిక్ రహితం గురించి అవగాహన కల్పించడం జరిగింది. వేద విద్యార్థుల మధ్య వేద మంత్రాలతో గోమాత పూజని షాద్నగర్ పెద్దలు సమక్షంలో చేయడం జరిగింది. కార్యక్రమానికి గోపాల్స్ తెలుగు రెండు రాష్ట్రాల అధ్యక్షులు శివకుమార్ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గడ్డల వేద పాఠశాల ప్రధాన అధ్యాపకులు సంగయ్య స్వామి ఆధ్వర్యంలో షాద్ నగర్ వేద పాఠశాల విద్యార్థులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారి రమేష్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి) గోశాల నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ లక్ష్మయ్య సజ్జుల కాశీనాథ్ ఆలయ అర్చకులు రఘుపతి దిడ్డి గోపాల్ నారాయణ గో ఆధారిత వ్యవసాయదారులు శశిధర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి గురుస్వామిసాయి ప్రసాద్ రెడ్డిగొంగల్ల సాయి కుమార్ విట్యాల నందు కన్స్యూమర్ రైట్స్ ప్రవీణ రమాదేవి రెడ్డి, ప్రవీణ్ గీతారాణి, గోపాల్స్ హైదరాబాద్ వాలంటీర్ లిఖిత్ కుమార్ మరియు గంగాధారి పల్లి గ్రామ యువకులు, షాద్ నగర్ పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# సాయిబాబా కాలనీలో ఒడి బియ్యం కార్యక్రమం ఘనంగా



OPPO F29 Pro 5G
AKHIL SS G

**సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా సామూహిక అన్నదానం -**

వార్త పత్రిక షాద్‌నగర్, మార్చి 29:షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో గల సాయిబాబా కాలనీలో ఒడి బియ్యం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా శివాలయం--ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది.అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని కాలనీ మహిళలు సమిష్టిగా వంట చేసి కాలనీ వాసులకు భోజనాలను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా భక్తి, సేవా భావం, ఐక్యత స్పష్టంగా ప్రతిఫలించిందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమం సాయిబాబా కాలనీ అధ్యక్షుడు మంగా శంకర్ (ఏఎస్ఎస్ జి) ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు, కోశాధికారి షాప్ శ్రీశైలం, సభ్యులు శివరాజు పవన్ (బోల్ట్), ర్యాకల అజయ్, మారుతి మధుసూదన్ గౌడ్ తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ పర్యవేక్షించారు.కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజనాన్ని స్వీకరించడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా పూజారి రమా మహేశ్వర్ మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు ఎసహకారాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం - శాసనసభలో నాటకీయ పరిణామాలు



తెలంగాణ శాసనసభలో ఈరోజు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన, నినాదాలతో సభ మారుమోగింది. సీనియర్ నాయకుడు కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ప్రవర్తన, అక్రమ మైనింగ్ దర్యాప్తు డిమాండ్లు, బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ ఇవన్నీ శాసనసభను కుదిపేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, మంత్రి శ్రీధర్ బాబు తీసుకున్న నిర్ణయాలు కేంద్ర బిందువులుగా నిలిచాయి. ఏవైనా ఆధారాలు ఇస్తే ఎవరిపైనైనా చర్యలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందులో రాజీ ధోరణి ఉండదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా పద్దులపై చర్చ కొనసాగింది. ఇవాళ శాసనసభ ప్రారంభం నుంచే బీఆర్ఎస్ సభ్యులు అక్రమ మైనింగ్‌పై సభా సంఘం వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. స్పీకర్ ఎంత చెప్పినా బీఆర్ఎస్ సభ్యులు వినిపించుకోకుండా నిరసనలు, నినాదాలు చేశారు. విపక్ష బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు వెళ్లే ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి అక్రమ మైనింగ్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని ప్రభుత్వానికి సూచించే ప్రయత్నం చేయగా అధికార పక్షం అడ్డుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐకి ఇస్తే 48 గంటల్లో తేల్చేస్తామని కిషన్ రెడ్డి పదే పదే అన్నారని తాము అసెంబ్లీ వేదికగా తీర్మానం చేసి సీబీఐకి కేసు ఇచ్చామని ఇప్పటివరకు అతీగతీ లేదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు.

యజమానులను బెదిరించి : కాళేశ్వరం ప్రాజెక్టునే కాదు, ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని జరిగిన భూ బదలాయింపు అక్రమాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రస్తావించారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో ప్రైవేటు పరిశ్రమ యజమానులను బెదిరించి హరీశ్? రావు సోదరుడు మహేశ్ రావు వందల ఎకరాల భూములు తన పేర బదలాయించుకున్నారని సీఎం నిర్దిష్ట ఆరోపణలు చేశారు. హరీశ్ రావు నిజాయితీపరుడని కేటీఆర్, వెంకటరమణా రెడ్డి నమ్మితే హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదేశించామని హౌస్ కమిటీలు నివేదికలు ఇచ్చినా మళ్లీ ప్రభుత్వ విచారణ సంస్థకే వెళ్లాల్సి ఉంటుందన్న సీఎం అందుకే నేరుగా సీబీసీఐడీకి అప్పగించామని వివరించారు. అక్రమ మైనింగ్ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అయినా, రేవంత్ రె సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం రేపింది. కడియం శ్రీహరిని అవమానించేట్లు బాడీ లాంగ్వేజ్‌ను ప్రదర్శించడం, చేతి వేళ్లతో కాల్చేస్తామన్న భావన వచ్చేట్లు వ్యవహరించడంపై అధికార పక్షం నాయకులు తీవ్రంగా స్పందించారు.

దళిత, ఆదివాసీ ప్రజాప్రతినిధులతోపాటు 20మందికిపైగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు కౌశిక్ రెడ్డి వైఖరిని తప్పుబట్టారు. సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కేట్లు వ్యవహరించిన కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారీ సంఖ్యలో సభ్యులంతా స్పందించడంతో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై అటు ముఖ్యమంత్రి ఇటు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన సభలోని అధికార పక్షం అంతా ఏకతాటిపైకి వచ్చి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

రూల్ పొజిషన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని దళిత సభ్యుల పట్ల బీఆర్ఎస్ వైఖరిని సభలో ఎండగట్టారు. తెలంగాణ ఏర్పడినప్పుడు తొలి ముఖ్యమంత్రి దళితుడే అవుతారని కేసీఆర్ ఇచ్చిన హామీ తుంగలో తొక్కారని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా భట్టి విక్రమార్కను నియమించి తర్వాత తొలగించారని ఆరోపించారు. స్పీకర్‌గా దళితుడు ఉండవద్దనే వాళ్లు పోడియం ముందుకు వచ్చి నిరసన చేస్తున్నారని దళితులు మంత్రులుగా ఉండకూడదని కుట్రలు చేసి కుల వివక్ష ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. శాసనసభ నియమావళి ఏమి చెబుతోందో సభలో వివరించారు. సభలో అనుచితంగా ప్రవర్తిస్తే ఏలాంటి చర్యలు తీసుకోవాలి, సభ జరగకుండా అడ్డుకుంటే ఏలాంటి చర్యలు ఉంటాయో సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి రూల్ పొజిషన్ వివరించారు.

పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని నైతిక హక్కుల కమిటీకి సిఫార్సు చేయాలని మంత్రి శ్రీధర్? బాబు తీర్మానం ప్రతిపాదించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సభలో ఆందోళన చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని కూడా తీర్మానం పెట్టారు. శాసనసభ ఆ తీర్మానాలు రెండింటికీ ఆమోదముద్ర వేసింది. అంతకు ముందు బీఆర్ఎస్ నాయకుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించారని రాష్ట్ర స్థాయిలో దాని కంటే పెద్దది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై చర్చ జరగాల్సి ఉందని ఏ అంశాలు లేవనెత్తినా సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.హౌస్ కమిటీలను బ్లాక్‌మెయిల్‌కు : సభలో బీఆర్ఎస్ నాయకుల తీరుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సైతం తీవ్రంగా స్పందించారు. అనుభవం ఉన్న నాయకులు కేటీఆర్, హరీశ్? రావు సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని, గతంలో తాము వేసిన హౌస్ కమిటీలను బ్లాక్‌మెయిల్‌కు వాడుకున్నారని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి ప్రతిపాదించడం, స్పీకర్ పోడియం వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజులపాటు సస్పెండ్ చేశారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా ఆవిర్భావ సదస్సు

**ముఖ్య అతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ గౌరవ శ్రీ డాక్టర్ విశారదన్ మహరాజ్**
**రేవంత్ రెడ్డి రాజ్యాన్ని కూల్చి పారేస్తాం**









**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 29:** ప్రజాస్వామ్యరహితంగా రాజ్యాంగ వ్యతిరేకంగా పరిపాలిస్తున్న రెడ్ల రాజ్య నిర్మాత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాజ్యాన్ని రాబోయే ఎన్నికలలో భూస్థాపితం చేస్తాం.రంగారెడ్డి జిల్లా భూమిని మొత్తం రెడ్లు తమ ఆధీనంలో ఉంచుకొని దానిని భూ వ్యాపారంగా మార్చి ప్రపంచంలోనే అత్యంత ధనవంతులుగా మారి రాజకీయాన్ని శాసిస్తున్నారు. అట్లాంటి రెడ్ల భూ రాజకీయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కట్టడి చేసి కళ్లెం వెయ్యబోతుంది.అత్యంత వెనుకబడింది కూడా రంగారెడ్డి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ అమాయక ప్రజలే. ఆర్థికంగా విద్యాపరంగా సామాజికంగా వెనుకబడింది కూడా వీరే.రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు ఏ సమస్య వచ్చినా అధి పరిష్కారం అయ్యేంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కొట్లాడబోతుంది అని విశారదన్ మహరాజ్ మాట్లాడటం జరిగింది.ఈ సదస్సులో విశిష్ట అతీతులుగా అందే బాబయ్యా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రో రామయ్య యాదవ్ సోషియాలజీ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రో నాగం కుమార స్వామి పొలిటికల్ పాలమూరు యూనివర్సిటీ, గుడిసె బాలయ్య ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, శివకుమార్ కౌన్సిలర్ షాద్ నగర్, తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, వడ్ల శేఖర్ చారి జేఏసీ జిల్లా కన్వీనర్, జంగా రజనీకాంత్ యాదవ్ జిల్లా కో కన్వీనర్, రాకేష్ జిల్లా కో ఆర్డినేటర్, ఉమాదేవి జాగృతి నాయకులు, అహ్మద్ పాషా రాష్ట్ర జేఏసీ కార్యదర్శి, టీ రవీందర్ మాజీ సర్పంచ్ షాబాద్, నర్సింలు ప్రజా చైతన్య సమితి, రమేష్ యాదవ్ కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ మరియు జిల్లా మీడియా నరేష్ వివిధ సంఘాల ప్రతినిధులు బారి ఎత్తున పాల్గొన్నారు.

# మానవ హక్కులపై అవగాహన కార్యక్రమం విజయవంతం

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో**











**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చి 29:**మానవ హక్కులు సామాజిక న్యాయం పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన సదస్సు మదనపల్లిలో ఘనంగా జరిగింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది.

ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి కే. వాణి సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ సదస్సు మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో కీలక సందేశాలను సమాజానికి చేరవేసింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర పాల్గొని మానవ హక్కుల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, అణగారిన వర్గాల హక్కుల కోసం అందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆలిండియా ఇన్‌చార్జి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ మాట్లాడుతూ,"మానవ హక్కులు ప్రతి పౌరునికి సహజసిద్ధమైనవి. వాటి పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడం సంస్థ లక్ష్యం. సమాజంలో అన్యాయం, అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.జాతీయ నాయకులు కోట్ల రాజ్ కుమార్, కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మానవ హక్కులపై అవగాహన ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని, సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలిశెట్టి రామప్ప తన ప్రసంగంలో,"సామాజిక న్యాయం సాధనలో యువత కీలక పాత్ర పోషించాలి. హక్కులపై అవగాహన పెంపొందితేనే సమానత్వ సమాజం నిర్మాణం సాధ్యం" అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. రవీందర్ నాయుడు,శ్రీమతి ఉషా నాయుడు.. మాట్లాడుతూ, మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని, మహిళలు ముందుకు వచ్చి నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బుజ్జి బాబు, జాన్, నన్నపనేని సురేష్, రవి, లహరి, కిరీటి, రూపేష్, శెట్టి రాజేష్, హైదరాబాద్ నుండి శ్రీమతి లతా రెడ్డి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారు మానవ హక్కులు, సామాజిక న్యాయం అంశాలపై విభిన్న కోణాల్లో మాట్లాడి కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యంగా నిలిపారు.కార్యక్రమం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమానికి ఆకర్షితులై 10 మంది నూతన సభ్యులు సంస్థలో చేరగా, వారికి ఐడీ కార్డులు, నియామక పత్రాలు అందజేశారు.కే.వాణి సేవలను అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. మానవ హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తూ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆమెను ఆదర్శంగా తీసుకుని మరిన్ని మహిళలు ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.

మదనపల్లి రింగ్ రోడ్ బైపాస్ సమీపంలో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో దుర్ఘటన..

**- విపిఆర్ (దుర్గ) ఓబీ కంపెనీలో టైరు పేలిన సంఘటనలో ఒకరి మృతి.. నలుగురికి గాయాలు**









**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మృతుని సందర్శించిన ఏరియా జిఎం దుర్గం రామచందర్, కార్మిక సంఘాల నాయకులు, మృతుని కుటుంబానికి బ్యాంకు భీమా 40 లక్షలు మరియు ఎక్స్ గ్రేషియా నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందజేయాలి, ఇలాంటి సంఘటనలు కాకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని మణుగూరు ఏరియా కార్మిక సంఘాల డిమాండ్ చేశారు.

మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో విపిఆర్ (దుర్గ)ఓబీ కంపెనీలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు దుర్ఘటన చోటు చేసుకుంది ఆగిపోయిన డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైరు పేలిన సంఘటనలో బీహార్ కి చెందిన టైర్ ఫిట్టర్ మహమ్మద్ సర్ఫేజ్ (40) తీవ్రంగా గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు క్షతగాత్రుని పరీక్షించిన వైద్యులు సర్ఫరాజ్ చనిపోయినట్టుగా ధ్రువీకరించారు. సాహెబ్ లాల్ యాదవ్ (50) జగదీష్ కుష్వాల్(50) మంతూ కుమార్(30) మొహమ్మద్ తాజ్ అన్సారీ (28)లు గాయపడగా సాహెబ్ లాల్ యాదవ్ ను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఏరియా జిఎం దుర్గం రామచందర్, పీకే ఓసి ప్రాజెక్ట్ రమేష్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఎస్ రమేష్, సెక్యూరిటీ అధికారి ఎం శ్రీనివాస్ ఇతర అధికారులతో కలిసి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మృతుని భౌతిక కాయాన్ని సందర్శించారు. అనంతరం గాయాల పాలైన ఓబి వర్కర్లను సందర్శించి వారికి ధైర్యం చెప్పారు మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి వైద్యులు జ్యోతిర్మయిని, డాక్టర్లను ఆదేశించారు అవసరమైతే హైదరాబాద్ తరలించి అయినా వారు త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు ప్రమాద సంఘటన విషయానికి వస్తే సాయంత్రం ఐదు గంటల సమయంలో రిపేరుకు వచ్చిన 196 అరవై టన్నుల సాని డంపర్ టైరు విప్పటానికి ఉపక్రమిస్తుండగా ప్రమాదవశాత్తు రింగ్ విరిగిపోయి టైరు పేలిపోయిందని టైర్ ఫిట్టర్ సర్ఫేజ్ తీవ్రంగా గాయపడ్డాడని వెంటనే అంబులెన్స్ లో హుటాహుటిన సింగరేణి ఆసుపత్రికి తరలించారని బాధితులు అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు తెలిపారు. మృతునితోపాటు గాయపడిన వారందరూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారు. నిబంధన ప్రకారం మృతుని కుటుంబానికి బ్యాంకు భీమా నలభై లక్షలకు అదనంగా ఓబి యాజమాన్యం కూడా ఎక్స్ గ్రేషియా మరియు కుటుంబానికి నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేయడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందజేయాలనీ, ప్రమాద సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఓబి కంపెనీలలో కూడా పూర్తి స్థాయిలో ఎస్ఓపి అమలు చేయాలని నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్ ,ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, సిల్వర్ గట్టయ్య, షేక్ అబ్దుల్ రవూఫ్, సిఐటియు నాయకులు మందా నరసింహారావు, వి వెంకటరత్నం, ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్,టీబీజీకేస్ నాయకులు నాగెల్లి వెంకట్, హెచ్ ఎం ఎస్ నాయకులు శ్రీలత, మస్తాన్ బి ఎం ఎస్ నాయకులు, బి కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఓపి వర్కర్లు పెద్ద ఎత్తున ఏరియా ఆసుపత్రి చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రమాద సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు

# కడియం శ్రీహరి అంటే ఖల్‌నాయక్.. తాటికొండ రాజయ్య ఫైర్




స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. కడియం శ్రీహరి అసెంబ్లీలో

హైదరాబాద్ :భూకబ్జాలపై మాట్లాడటం సిగ్గుచేటు అని విమర్శించారు. అనుచరుడు గోరంత బలరాం ఆధ్వర్యంలో కడియం అంతులేని అవినీతి చేశారని ఆరోపిం చారు. బినామీ పేర్లతో సింగపూర్, మలేసియాలో కడియం శ్రీహరి అక్రమ ఆస్తులు సంపాదించారని తాటికొండ రాజయ్య మండిపడ్డారు. కడియం శ్రీహరి అంటే ఖల్ నాయక్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి ఇద్దరు దొంగలు అని అన్నారు. వాళ్లిద్దరూ కూడా ఒకరిని మరొకరు సమర్థించు కుంటు న్నారని మండిపడ్డారు.

# లొట్టలేసుకుంటూ ఉస్మానియా బిస్కెట్ తింటున్నారా

హైదరాబాద్ :ఉస్మానియా బిస్కెట్. హైదరాబాద్ లో దీని రుచి గురించి తెలియని వారు బహుశా ఉం డకపోవచ్చు. తెలంగాణలో అత్యంత ప్రజా దరణ పొందిన ఈ బిస్కట్ తీపి, ఉప్పు రుచుల అద్భుతమైన సమ్మేళనం. హైదరాబాద్ సంస్కృతిలో తనదైన ముద్ర వేసింది. ఇరానీ చా య్- ఉస్మానియా బిస్కెట్ కాంబినేషన్ అదుర్స్. నిజాం పాలన నుంచీ హైదరాబాద్ తో విడదీయరాని అనుబంధం ఉంది ఈ ఉస్మా నియా బిస్కెట్ కు. టర్కిష్, పర్షియన్ వంట పద్ధతుల ప్రభావం దీనిపై అధికంగా ఉంటుంది. అటువంటి ఐకానిక్ ఉస్మానియా బిస్కట్లకు ప్రస్తుతం నకిలీల ముప్పు పొంచి ఉంది. హైదరాబాద్ లో విచ్చలవిడిగా కల్తీ ఉస్మానియా బిస్కెట్లు తయారవుతున్నాయి. ఏ



మాత్రం హైజెనిక్ కానివి అవి. నాణ్యత రహితంగా, కల్తీ ఆహార పదార్థాలతో ఈ బిస్కెట్లను బేక్ చేస్తోంది. దాదాపుగా అన్ని చిన్నా, చితకా దుకాణాలను వీటిని అమ్మి సొమ్ము చేసుకుంటోంది. ఈ ముఠా గుట్టు తాజాగా రట్టయింది. కల్తీ ఉస్మానియా బిస్కెట్లతో పాటు నమ్కీన్, చిక్కీ, మిక్చర్ వెలుగులోకి వచ్చింది. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తోన్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు మైలార్‌దేవ్‌పల్లి, గుడిమల్కా పూర్ లలో ఉన్న కొన్ని అక్రమ ఆహార, బేకరీ యూనిట్లపై దాడులు జరిపారు. ఈ ముఠా గుట్టు రట్టు చేశారు. నలుగురిని అరెస్టు చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో కల్తీ ఉస్మానియా బిస్కెట్లు, రస్కులు, నమ్కీన్, మిక్చర్, ఇతర ఆహార పదార్థాలను గుర్తిం చారు. నగర వ్యాప్తంగా పంపిణీకి సిద్ధంగా ఉం చిన, ప్రజారోగ్యానికి తీవ్ర హానికరం అయిన 99 కార్టన్ల సరుకు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై బీఎన్ఎస్ లోని క్రిమినల్ నంబర్లు 282, 283, 284/2026 యూ/ఎస్ 318(4), 274 కింద వారిపై కేసులు నమోదయ్యాయి. హెచ్- ఫాస్ట్ బృందంతో పోలీసులు దాడులు నిర్వహించారు. బాబుల్ రెడ్డి నగర్, లక్ష్మీగూడ ప్రాంతాల్లో మెరుపుదాడులు జరిపారు. అక్కడ నిందితులు అరుణ్ కుమార్, అంజని, జైన్ ఫుడ్స్ పేరుతో, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకుండా, హానికర రసాయనాలతో మిక్చర్, నమ్కీన్, చిక్కీలు, ఉస్మానియా బిస్కెట్లను తయారుచేసి స్థానిక మార్కెట్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. మున్నీర్, అరుణ్ కుమార్, వీ మస్తాన్ రెడ్డి, విశాల్ జైన్ ను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ. 3,35,100 విలువైన కల్తీ ఆహార పదార్థాలు, ముడిసరుకు, రసాయనాలు, ఆహార రంగులు స్వాధీనం చేసుకున్నారు.

# మమ్మల్ని తొక్కుతామన్నాడు.. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కూడా ఎథిక్స్ కమిటీకి పంపండి..

హైదరాబాద్ :అసెంబ్లీని కాంగ్రెస్ ఇష్టానుసారంగా నడిపి స్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అక్రమ మైనింగ్‌పై హరీశ్‌రావు సభ దృష్టికి తీసుకొచ్చారని.. దా నిపై హౌస్ కమిటీ వేయాలని కోరామని తెలి పారు. మేం హౌస్ కమిటీకి డిమాండ్ చేస్తే సీబీ సీఐడీ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నా రని తెలిపారు. మా డిమాండ్‌ను పక్క దారి పట్టించేందుకు ప్రభుత్వం యత్నిం చిందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెల ంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. సభాసం ఘం అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకొచ్చారని పేర్కొం న్నారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్ని ంచారు. మీరు ఏ పార్టీ వారో చెప్పాలని కౌశిక్ రెడ్డి అడిగారని తెలిపారు. రాష్ట్ర వార్తలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని తలసాని తెలిపారు. స్పీకర్‌ను దళితుడుని మేం ఎప్పుడూ భావించలేదని అన్నారు. ఉన్నతమైన వ్యక్తిగానే స్పీకర్‌ను గౌరవించామని పేర్కొన్నారు. మా డిమాండ్‌పై నిరసన తెలియజేస్తుంటే, అటెన్షన్ డైవర్ట్‌లో భాగంగా కులాలకు అంటగట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశాడని తెలిపారు. నా వెంట్రుక పీకలేరని కడియం శ్రీహరి వ్యవహారశైలి ఉందన్నారు. సబ్ ఆర్డర్ లేనప్పుడు అనేక అంశాలు జరుగుతుంటాయని చెప్పారు. భట్టి విక్రమార్క అంటే బీఆర్ఎస్‌కు గౌరవమని




తెలిపారు. ఆనాడు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశాడని ముఖ్యమంత్రి గుర్తుచేశాడని.. భట్టి విక్రమార్కను ముఖ్యమంత్రి చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. సభలో అధికార పార్టీ సభ్యుల చేత బీఆర్ఎస్ ను తిట్టించారని తెలిపారు. వెనుకబడి తరగతుల పద్దుల విషయంలో చర్చపై వాస్తవాలు బయటకొస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ ఏస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి వేల కోట్లు పెడుతున్నామని చెప్పి, వంద రూపాయల ఖర్చు చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని పండబెట్టి తొక్కుతామని అన్నాడని.. ఆ వ్యాఖ్యలను కూడా ఎథిక్స్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. ఒక మంత్రి ఏమో హౌస్ కమిటీకి అంగీకారం చెబుతాడు.. ముఖ్యమంత్రి ఏమో సీబీ సీఐడీ విచారణ చేయిస్తానని అంటున్నాడు తెలిపారు. మంత్రులకు, ముఖ్యమంత్రికి మధ్యనే సఖ్యత లేదని అన్నారు. సభలో మాట్లాడటానికి బీఆర్ఎస్ సభ్యులకు మైక్ ఇవ్వడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ప్రశ్నిస్తు న్నామనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని తెలిపారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు



హైదరాబాద్ :తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటుపడింది. సభ నుంచి ఇవాళ, రేపు రెండు రోజుల పాటు సభ్యులను స్పీకర్ గడ్డం ప్రసాద్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వ అవినీతిని నిలదీస్తే.. బడ్జెట్‌పై చర్చను అడ్డుకుంటున్నారని కారణం చూపుతూ సస్పెండ్ చేశారు. రాష్ట్ర వార్తలుకాంగ్రెస్ కుంభకోణాలపై హౌసింగ్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హౌస్ కమిటీ వేయకుండా సభ్యులను సస్పెండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావు, అనిల్ జాదవ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీ, మహిపాల్ రెడ్డి మాణిక్ రావు, పద్మారావు గౌడ్, చింతా ప్రభాకర్, బండారు లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీ, మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, పద్మారావు గౌడ్, చింతా ప్రభాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ సంజయ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ , వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, కేపీ వివేకానందను రెండు రోజుల పాటు సస్పెండ్ చేశారు.

# ఎంపీజే సమావేశానికి తరలివెళ్లిన నాయకులు..

ఊట్కూర్ ; హైదరాబాద్ లో నిర్వహించిన ఎంపీజే సమావేశానికి నారాయణపేట జిల్లా నుండి ఎం పీ జే నాయకులుఆదివారంతరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీజే నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఖాజీం మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలనే లక్ష్యంతో ఎంపీజే కృషి చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సామాజిక బాధ్యతగా తీసుకొని సమస్యలు పరిష్కరిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సోదర భావంతో శాంతియుతంగా కలిసిమెలిసి జీవించాలన్నారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఊట్కూర్




పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖలిక్, నారాయణపేట పట్టణ అధ్యక్షుడు సాజిద్ సిద్ధికి, ఉపాధ్యక్షులు హుస్సేన్ పాషా, సభ్యులు జలాల్ అహ్మద్ తదితరులుపాల్గొన్నారు.

# జైనూర్‌లో ఉల్లాస్ అక్షరాస్యత పరీక్షలు విజయవంతం

జైనూర్ : ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఆదేశాల మేరకు జైనూర్ మండలంలో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ అక్షరాస్యత పరీక్షలకు గ్రామైక్య సంఘాల మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో 26 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 800 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా 930 మందికి పైగా మహిళలు పరీక్షలు రాశారని జైనూర్



ఐకేపీ ఏపీఎం శ్రీకాంత్ తెలిపారు. జైనూర్, గూడమామడ పంచాయతీల్లోని పరీక్షా కేంద్రాలను జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, గూడమామడ సర్పంచ్ కుమ్ర యశోద కేశవరావు, మండల సమైక్య అధ్యక్షురాలు కడప మోతుబాయి, ఏపీఎం శ్రీకాంత్ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయని ఏపీఎం తెలిపారు. ఈ పరీక్షల ద్వారా మహిళలకు విద్యా అవగాహన పెరిగి అభివృద్ధి దిశగా పేర్కొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాపై కేసులు పెడతారా.. రేవంత్ సర్కార్‌పై మాధవరం కృష్ణారావు ధ్వజం




హైదరాబాద్ :అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌పై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైక్‌లు ఇవ్వ డం లేదని తెలిపారు. కాంగ్రెస్ స్కామ్‌ల గు రించి మాట్లాడితే సీబీఐ అంటున్నారని తెలిపారు. అబద్ధపు హామీలిచ్చిన రేవంత్ రెడ్డిపై కేసులు పెట్టాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాలించిన నాటి నుంచి జరిగిన అవినీతిని బయటపెట్టాలని మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీలోని 119 మంది ఎమ్మెల్యేలపై విచారణ జరిపించాలని అన్నారు. పేద ప్రజలకు రూ. 4వేల పింఛన్ డబుల్ బెడ్రూం, కల్యాణలక్ష్మీ అడిగామని తెలిపారు. హామీలు అమలు చేయనందుకు సీబీసీఐడీ కేసులు పెట్టాలని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాపై కేసులు పెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యాటకంహామీలు ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ డిమాండ్ చేశారు.

# మూసీ తీరాన మహాత్తరం



హైదరాబాద్ :చారిత్రక మూసీ నది ఒడ్డున ఒక మహత్తర మార్పు రూపుదిద్దుకుంటోంది. ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పర్యావ రణాన్ని పునరుద్ధరించడమే కాకుండా, దేశ మత వైవిధ్యాన్ని, ఐక్యతను చాటి చెప్పబో తోంది. మూసీ పునరుజ్జీవనం తర్వాత ఆ నదీ పరివాహక ప్రాంతంలో దేవాలయం, మసీదు, గురుద్వారా, చర్చి వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రార్థనా స్థలాలు కొలువుంటాయి. మత సహనం, అన్ని వర్గాల ప్రజల సహజీవనం, పరస్పర గౌరవం, ఉమ్మడి వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వం చెబుతోం ది. దక్షిణ కాశీ తరహాలో నదీ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాంత ఆధ్యాత్మిక వారసత్వాన్ని పునర ుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా 1,400 సంవత్సరాలకు పైబడిన ఓంకారేశ్వర స్వామి దేవాలయం, వీర భద్ర స్వామి దేవాలయాల పునరుద్ధరణ పను లకు శంకుస్థాపనలు జరిగాయి. మొత్తం ఎనిమిది ఎకరాలలో 700 కోట్ల రూపా యలతో వీటిని అభివృద్ధి చేయనుంది. దేవాలయాలతో పాటు మూసీ నదీతీరంలో ఓ మసీదు, గురుద్వారా, చర్చి నిర్మాణానికి ఉద్దేశించిన డిజైన్లను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. అన్ని మతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్ లో కలిసి మెలిసి జీవిస్తోన్నారని, దీనికి ప్రతీకగా ఆయా ప్రార్థన స్థలాలను నిర్మించాలని సంకల్పించింది. నదీతీరాల వెంబడి గొప్ప నాగరికతలు అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేస్తోంది. వాటి తరహాలోనే మూసీ నదీతీరాన్ని ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా మలచాలని భావిస్తోంది.

# ఐఆర్సీటీసీ అరుణాచల మోక్ష యాత్ర కాంచీపురం, అరక్కోణం సహా..

అరుణాచలం : వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్. అరుణాచలం దర్శనం కోసం దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తున్నారు. వీరి కోసం రైల్వే ఈ మధ్య కాలంలో ప్రత్యేక రైళ్లను పలు ప్రాంతాల నుంచి ఏర్పాటు చేస్తోంది. కాగా, ఐఆర్సీటీసీ అరుణాచల మోక్ష యాత్ర పేరుతో మరిన్ని పుణ్య క్షేత్రాలను కలిపి ప్యాకేజీగా ప్రకటించింది. మొత్తం ఐదు రోజులపాటు సాగే ఈ టూర్? లో పలు ప్రాంతాలను కూడా సందర్శించి రావచ్చు. హైదరాబాద్ నుంచి మొదలయ్యే ఈ టూర్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఐఆర్సీటీసీ వెల్లడించింది. ఐఆర్సీటీసీ "అరుణాచల మోక్ష యాత్ర" ప్యాకేజీ ప్రకటించింది. ఈ టూర్ 4 రాత్రులు, 5 పగళు కొనసాగనుంది. కాచిగూడ స్టేషన్ రైల్వే స్టేషన్ (హైదరాబాద్) నుంచి రైలు బయల్దేరుతుంది. ఈ రైలులు స్లీపర్, 3ఏసీ బెర్తులు ఉంటాయి. పుదుచ్చేరి : అరబిందో ఆశ్రమం, ఆరోవిల్లె, ప్యారడైజ్ బీచ్ ప్రదేశాలను ప్యాకేజీలో ప్రకటించారు. తిరువన్నామలై లో అరుణాచలేశ్వర దేవాల యం సందర్శనతో పాటుగా కాంచీపురం లో కామాక్షి అమ్మవారి ఆలయం, ఏకాంబరేశ్వర ఆలయం దర్శనం ఉంటుంది. మొదటి రోజు కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి సాయంత్రం 5 (17:00) గంటలకు కాచిగూడ పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ (17653) బయలు దేరుతుంది. రాత్రి మొత్తం జర్నీ సాగుతుంది. రెండో రోజు ఉదయం 11:05 గంటలకు పుదుచ్చేరి స్టేషన్ చేరుకుంటారు. పుదుచ్చేరిలో హోటల్ లో చెక్ ఇన్ అయిన తర్వాత ఫ్రెషప్ అవుతారు. ఆ తర్వాత ఆరోవిల్లె, అరబిందో ఆశ్రమం, పారడైజ్ బీచ్ సందర్శిస్తారు. రాత్రి



బస అక్కడే ఏర్పాటు చేసారు. మూడో రోజు : ఉదయం అల్పాహారం చేసిన తర్వాత హోటల్ నుంచి చెక్ అవుట్ అవుతారు. అక్కడి నుంచి తిరువన్నమలైకి బయలుదేరుతారు. అక్కడ దిగిన తర్వాత హోటల్? కి తీసుకెళ్తారు. ఫ్రెషప్ అం ఐన తర్వాత అరుణాచలం ఆలయ సందర్శనకు వెళ్తారు. రాత్రి బస తిరువన్నమలై లోనే ఉంటుంది. నాలుగో రోజు : ఉదయం హోటల్‌లోనే అల్పాహారం చేస్తారు. అనంతరం చెక్ అవుట్ చేసి 120 కిలో మీటర్ల దూరంలో ఉన్న కాంచీపురం బయలుదేరుతారు. అక్కడ కామాక్షి అమ్మన్ టెంపుల్, ఏకాంబరేశ్వర్ ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత 30 కిలో మీటర్ల దూరంలోని అరక్కోణం చేరుకుంటారు. కాగా, అక్కడి రైల్వే స్టేషన్లో సాయంత్రం 6.05 గంటలకు హైదరాబాద్? కు ట్రైన్ బయలుదేరు తుంది. రాత్రంతా ప్రయాణం సాగుతుంది. ఐదో రోజు : ఉదయం 07:50 గంటలకు ట్రైన్ కాచి గూడ చేరుకుంటుంది. దీంతో టూర్ ముగుస్తుంది. ఇక..ప్యాకేజ్ ధరలు : కంఫర్ట్ ట్విన్ షేరింగ్ - ఒక్కరికి రూ. 19,130, ట్రిపుల్ షేరింగ్ - ఒక్కరికి రూ. 14,740, 5-11 ఏళ్ల నిర్ధారించారు.

# మాంసం ప్రియులకు షాకింగ్.. ఏప్రిల్ 1 నుంచి చికెన్ దుకాణాలు బంద్..



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం మాంసం ప్రియుల ఇది షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు. రాష్ట్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ తగ్గించి తమను నష్టాలకు గురిచేస్తు న్నాయ ంటూ రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలని తెలం గాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపునకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పటికే బంద్‌కు మద్దతు ప్రకటిం చారు. తెలంగాణ పర్యాటకంఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో శనివారం చికెన్ సెంటర్ల నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. పౌల్ట్రీ కంపెనీలు తమకు రావాల్సిన మార్జిన్‌ను ఆరోపిం చారు.

# అమరావతి పై వెంకయ్య కీలక ప్రతిపాదన, అమిత్ షా అంగీకారం

**అమరావతి** :ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అమరావతి శాశ్వత రాజధానిగా పార్లమెంట్ లో చట్టం ద్వారా రాజముద్ర వేసేందుకు రం గం సిద్దం అవుతోంది. ఇప్పటికే ఏపీ కేబినెట్.. ఏపీ అసెంబ్లీ ఈ మేరకు కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసి పంపారు. ఈ నెల 1వ తేదీన కేంద్ర కేబినెట్ ఆమోదం.. ఆ వెంటనే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదించేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇదే అంశం పైన ఇప్పుడు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో కీలక చర్చలు చేసారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చర్చించారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ సమావేశాల్లోనే పెట్టి ఆమోదించాలని వెంకయ్య కోరారు. అమరావతికి 2015లో మోదీ శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా అమిత్‌షాకు గుర్తు చేసారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం ఆర్థిక సాయం కూడా చేసిందని, భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని హోంమంత్రి అమిత్ షా కి వెంకయ్య విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి అమిత్ షా సానుకూలంగా స్పందించారని వెంకయ్య నాయుడు తెలిపారు. తన మంత్రిత్వ శాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, కేబినెట్‌లో పెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలిందని అమిత్ షా చెప్పినట్టు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.ఈ సమావేశాల్లోనే అమరావతికి రాజముద్ర



ఇదే సమయంలో ఏపీ రాజధానిగా అమరావతి ఖరారు సమయంలో.. తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, రాజధాని నిర్మాణానికి కేంద్రం అందించిన ప్రారంభ సాయం గురించి వివరించారు. అయితే 2019 తర్వాత మారిన రాజకీయ పరిణామాలు, రాజధాని మార్పు ప్రయత్నాల వల్ల తలెత్తిన న్యాయపరమైన మరియు పరిపాలనాపరమైన ఇబ్బందులను ఆయన హోంమంత్రికి వివరించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చట్టబద్ధమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. దీంతో.. ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మానం అందిన వెంటనే మిగిలిన ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో, ఈ వారంలోనే పార్లమెంట్ లో అమరావతి పైన చారిత్రక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఏపీలో దారుణం.. డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం.. భార్య, మూడేళ్ల చిన్నారి మృతి

**అమరావతి** : ఏపీలోని పల్నాడు జిల్లాలో దారుణం జరిగింది. ఓ డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భార్య, మూడేళ్ల చిన్నారి మృతి చెందిన విషాదఘటన నరసారావుపేట లాడ్జిలో జరిగింది . నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన గోపి భార్య శంకరకుమారి( 30 ) భార్య భర్తలు. వీరికి మూడేళ్ల చిన్నారి మౌనిక ఉంది.
వీరు భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రి గోపి వైద్యుడిగా , శంకరకుమారి నర్సుగా పనిచేస్తున్నారు. రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేట వచ్చిన గోపీ కుటుంబం లాడ్జీలో దిగారు. ఆదివారం గది



నుంచి బయటకు రాకపోవడంతో అనుమానించిన లాడ్జీ సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి చూడగా తల్లి, అందించారు.

# పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం..



**అమరావతి, మార్చి 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ కలెక్టర్ షణ్మోహన్‌ను ఏపీఈడీబీ సీఈవోగా బదిలీ చేసింది. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఏపీఐఐసీ ఎండీగా బదిలీ చేసింది. సాయికాంత్ వర్మను గుంటూరు జిల్లా కలెక్టర్‌గా.. అభిషిక్త్ కిశోర్‌ను విశాఖ జిల్లా కలెక్టర్‌గా.. హరేంద్రప్రసాద్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా.. టి.నిశాంతిని అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్‌గా.. తమిమిన్ అన్సారియాను పాఠశాల విద్య డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోనసీమ జిల్లా కలెక్టర్ బదిలీ కావడంతో, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ జిల్లా జాయింట్ కలెక్టరే.. పేర్కొంది.

# ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదు: లోకేశ్

**అమరావతి, మార్చి 29:** ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి మాత్రం తగ్గలేదని తెలిపారు. తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ



కార్యక్రమంలో పార్టీ అధినేత సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..‘అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలక వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీతో పాటు రాష్ట్ర ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేశాం’ అని అన్నారు.ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ఈ కార్యక్రమంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశారు.

# ఇక మంటలే: ఈరోజు, రేపు బయటకు రావద్దు ఈ జిల్లాలకు తాజా హెచ్చరికలు



**అమరావతి** :ఎండల తీవ్రత క్రమేపీ పెరుగుతోంది. ఈ రోజు రేపు పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గతం కంటె ఈసారి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల మేర పెరుగుతాయని తెలిపింది. ఆంధ్ర పదేశ్, తెలంగాణలో 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఈ రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచిం చింది .తెలుగు రాష్ట్రాల్లో ఉదయం నుండే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నం సమయానికి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. మార్చి నెల ముగియకముందే భానుడు భగభగమంటున్నాడు. ఈ నేపథ్యంలో అటు ఏపీ.. ఇటు తెలంగాణకు వాతావరణ శాఖ అధికారులు హెచ్చ రికలు జారీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక, ఈ రోజురాష్ట్రంలోని పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఎన్టీఆర్ జిల్లా, పార్వతీ పురం మన్యం, శ్రీకాకుళం, విజయ నగరం, అల్లూరి సీతారామరాజు, పోలవరం పరిసర మండలా ల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉంది. రాయలసీమ, సెంట్రల్ ఆంధ్రా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40ిజ నుండి 42ిజ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడిం చింది.ఈ జిల్లాలకు తాజా హెచ్చరికలుకాగా.. అటు తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకా శము ందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్ నారాయణపేట, మహబూబ్ నగర్, జోగుళాంబ గద్వాల, చేసింది.

# ఉరవకొండలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**ఉరవకొండ** : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉరవకొండ పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు ప్రతిపాదించిన పసుపు జెండా ఆశయాలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్, ఉరవకొండ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేవినేని పురుషోత్తంలు ఆవిష్కరించారు. అనంతరం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ టిడిపి పార్టీ నాయకులకు ఘనంగా సన్మానించి,




సత్కరించారు.వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయ కులు మాట్లాడుతూ నందమూరి తారకరా మారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి, నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టాలని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం చిత్రపటాన్ని ఊరేగించారు.

# చరిత్రను తిరగరాసిన విశాఖపట్నం పోర్ట్



**విశాఖపట్నం** : 92 ఏళ్ల ఘన చరిత్రలో మరో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 90.29 మిలియన్ మెట్రిక్ టన్నుల (90,298,591 ఎంఎంటీ) అత్యధిక వార్షిక సరుకు రవాణాను నమోదు చేసి నూతన రికార్డ్ ను నెలకొల్పింది. గత ఆర్థిక సంవత్సరం 2024--25లో నమోదైన 82.62 ఎంఎంటీ (82,621,459 టన్నులు) రికార్డును అధిగమించి, సరి కొత్త చరిత్రని లిఖించింది. 2026 మార్చి 28న 362 రోజుల్లోనే, లక్ష్యాన్ని చేరుకోవడం విశేషం. విశాఖపట్నం పోర్ట్ సమర్థవంతమైన నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళికలు అన్ని భాగస్వామ్య సంస్థల మధ్య ఉన్న సమన్వయానికి అద్దం పడుతోంది.ఈ ఘనతలో భాగస్వాములైన ఉద్యోగులు, అధికారులు పోర్ట్ భాగస్వామ్య సంస్థలను చైర్మన్ డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్, అభినందించారు. సమిష్టి కృషి, నిబద్ధత వలన ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 100 ఎంఎంటీ సరుకు రవాణా లక్ష్యాన్ని సాధించే దిశగా మరింతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రికార్డు స్థాయి విజయాన్ని సాధిం చడంలో భాగస్వా ములైన ప్రతిఒక్కరిని పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి కొరటి, ఐఏఎస్, అభినందించారు. పోర్ట్ కార్యదర్శి శ్రీ శంకర్ బాబు ఈ సమాచారాన్ని మీడియాకు విడుదల చేశారు.

# కీలక జిల్లాల కలెక్టర్ల మార్పు, విద్యాశాఖలో స్పీడ్


**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ పాలనా యంత్రాంగంలో ఆది వారం అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెలవు దినం అని అందరూ భావిస్తున్న తరుణంలో ప్రభుత్వం కీలకమైన ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సచివాలయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా కీలక జిల్లాల కలెక్టర్లను మారుస్తూ తీసుకున్న నిర్ణయం వెనుక.. అధికారుల పనితీరుపై ప్రభుత్వ అసంతృప్తి ఉందా? లేక పాలనలో వేగం పెంచేందుకే ఈ ‘సర్జరీ’ చేశారా? అన్న చర్చ మొదలైంది.ఈ బదిలీల్లో అత్యంత ప్రాధాన్యత సంతరిం చుకున్నది విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు జిల్లాల కలెక్టర్ల మార్పు. విశాఖ కలెక్టర్‌గా ఉన్న ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను కాకినాడకు పంపగా, ముత్తంబకు అభిషిక్త్ కిషోర్‌ను విశాఖ పట్నం జిల్లా బాధ్యతలు అప్పగించడం గమనార్హం. అలాగే, కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఉన్న సగిలి షాన్ మోహన్‌ను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈఓగా బదిలీ చేయడం ద్వారా ఆయనకు కీలకమైన పారిశ్రామిక బాధ్య తలు అప్పగించారు. గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సి.ఎం. సాయికాంత్ వర్మ నియామకం కూడా చర్చనీయాంశమైంది.అల్లూరి జిల్లాకు కొత్త సారథి.. కోనసీమలో అదనపు బాధ్యతలు ..అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ, కోనసీమ జాయింట్ కలెక్టర్ నిశాంతిని అల్లూరి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ చేశారు. అయితే, కోనసీమ జిల్లా కలెక్టర్ బదిలీ కావడం, అక్కడ కొత్త వారిని నియమించకపోవడంతో జాయింట్ కలెక్టరే పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం జీవోలో పేర్కొనడం ఒక విశేషం. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా



తమీమ్ అన్సారియాను నియమించడం ద్వారా విద్యా రంగంలో సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు కనిపిస్తోంది.పనితీరుపై అసంతృప్తా? వ్యూహాత్మక మార్పా?..“చెరువు నిండితేనే కదా కప్పలు చేరేది” అన్నట్లు, ఎన్నికల తర్వాత పాలనను పరుగులు పెట్టించాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు రాని చోట ఈ బదిలీల అస్త్రాన్ని ప్రయోగించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కొన్ని జిల్లాల కలెక్టర్ల పనితీరుపై, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంపై ప్రభుత్వ పెద్దలు అసంతృప్తిగా ఉన్నారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే, పనితీరును గీటురాయిగా పెట్టుకుని, చురుకైన అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.
ఒక్కసారిగా జరిగిన ఈ అధికారుల బదిలీలు ఏపీ బ్యూరోక్రసీలో పెను సంచలనమే సృష్టించాయి. “కొత్త వింత.. పాత రోత” అన్నట్లు కాకుండా, కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు తమ జిల్లాల్లో ఎలాంటి మార్పులు తీసుకువస్తారో వేచి చూడాలి. ముఖ్యంగా పారిశ్రామిక, విద్యా రంగాల్లోకి సమర్థవంతమైన అధికారులను పంపడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తోందని స్పష్టమవుతోంది.

# పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ షెడ్యూల్ ఫలితాల డేట్ ఫిక్స్

**అమరావతి** :పదో తరగతి పరీక్షల వాల్యుయేషన్ .. ఫలితాల వెల్లడి షెడ్యూల్ ఖరారు చేసారు. ఏప్రిల్ 2వ తేదీ తో పదో తరగతి పరీక్షలు పూర్తి కానున్నాయి. వీలైనంత త్వరగా మూ ల్యాంకనం పూర్తి చేసిన ఫలితాలను విడుదల చేయాలని ఏపీ విద్యా శాఖ భావిస్తోంది. ఫలితాలను సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. దీంతో.. పది రోజుల పాటు పరీక్షా పత్రాల వాల్యుయేషన్ తేదీలను ఖరారు చేసారు. ఫలితాల వెల్లడి పైన అధికారులు ఒక అంచనా కు వచ్చారు.ఏపీలో పదో తరగతి పరీక్షలు చివరి దశకు వచ్చాయి. ఈ నెల 16న ప్రారంభమైన పరీక్షలు వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాల మూల్యాకనం ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏప్రిల్ 4వ తేదీ నుంచి పది రోజుల పాటు ఏప్రిల్ 13 వరకు




మూల్యాంకనం ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీ క్షల విభాగం వెల్లడించింది. మూల్యాంకనంలో పాటించాల్సిన నిబంధనలపై డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి తాజాగా మార్గదర్శకాలు విడుదల చేశారు. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లా కేంద్రాల్లో 10 రోజుల పాటు ఈ మూల్యాంకనం నిర్వహించనున్నారు. ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు ఒక రోజుకు 40 జవాబు పత్రాలను అందిస్తారు. ఇందులో ఉదయం 20, మధ్యాహ్నం నుంచి 20 చొప్పున జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ మూడో వారంలో ఫలితాల విడుదల..!
కాగా, మార్కులను మాన్యువల్‌తో పాటు ట్యాబ్‌ల్లోనూ నమోదు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం ఈ సారి నుంచి ఇంటర్ తో పాటుగా పదో తరగతి వాల్యుయే షన్ లోనూ అమలు కానుంది. మార్కుల లెక్కింపులో పొరపాటు లేకుండా ఉండేందుకు ఈ ఏడాది ట్యాబ్‌లను తీసుకొచ్చారు. మార్కులను ఎప్పటికప్పుడు ట్యాబుల్లో నమోదు చేసి పొరబాట్లకు తావులేకుండా ఖచ్చితత్వం పాటించాలని హెచ్చరించింది. కాగా, ఏప్రిల్ 14 నుంచి మార్కుల నమోదు ప్రక్రియను మరో 10 రోజుల్లో పూర్తి చేసి ఏప్రిల్ మూడో వారం నాటికి పదో తరగతి ఫలితాలు వెల్లడించాలని విద్యాశాఖ భావిస్తుంది. గతే ఏడాదిలో ఏప్రిల్ 23వ తేదీన ఏపీ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల చేసారు.
ఈ సారి దాదాపుగా ఏప్రిల్ 20 నుంచి 25 మధ్యన పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..సర్వదర్శనానికి 8 గంటల సమయం తిరుమలలో



**హైదరాబాద్** : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. శ్రీవారి సర్వదర్శనానికి 26 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతున్నదని అధికారులు తెలిపారు.

## బ్యాంకు ఖాతాలో పది కోట్లు.. ఇది చూసి షాకైన మహిళ




**లక్నో:** ఏటీఎంలో బ్యాంక్ బ్యాలెన్స్ చెకింగ్ కోసం ఒక మహిళ ప్రయత్నించింది. అయితే ఆమె ఖాతాలో సుమారు పది కోట్లు ఉన్నట్లు ఏటీఎం స్క్రీన్‌పై కనిపించింది. ఇది చూసి ఆ మహిళ, ఆమె కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. తమకు చెందని ఆ డబ్బును వెనక్కి తీసుకోవాలని బ్యాంకును కోరారు. ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దేవ్‌గంజ్ గ్రామానికి చెందిన పరస్భన్, రీటా భార్యాభర్తలు. వ్యవసాయం ఆధారంగా వారి కుటుంబం జీవిస్తున్నది.కాగా, బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ శాఖలో రీటాకు ఖాతా ఉన్నది. డబ్బులు డ్రా చేసేందుకు ఆ బ్యాంక్ బ్రాంచ్‌కు వారు వెళ్లారు. అయితే సాంకేతిక సమస్య వల్ల డబ్బులు తీసుకోలేకపోయారు. బ్యాంక్ సమయం ముగియడంతో ఏటీఎం ద్వారా డబ్బు తీసుకునేందుకు ప్రయత్నించారు. ఖాతాలో ఎంత డబ్బు ఉన్నదో అన్నది తెలుసుకునేందుకు రీటా కుమారుడు ప్రయత్నించాడు. అయితే ఆమె బ్యాంకు ఖాతాలో రూ. 9,99,49,586 ఉన్నట్లు ఏటీఎం స్క్రీన్‌పై కనిపించింది.మరోవైపు తన బ్యాంకు ఖాతాలో సుమారు పది కోట్లు ఉండటం చూసి రీటా, ఆమె కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. ఎవరికో సంబంధించిన ఈ డబ్బు తమకు వద్దని ఆమె తెలిపింది. బ్యాంకు తెరిచిన తర్వాత ఆ డబ్బు వెనక్కి తీసుకోవాలని కోరుతామని చెప్పింది. ఆమె కుమారుడు రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.అయితే ఆ బ్యాంకు అధికారి దీనిపై స్పంది ంచారు. ఆ మహిళకు రుణ ఖాతా ఉన్నదని తెలిపారు. సాంకేతిక సమస్య వల్ల ఆమె బ్యాంకు ఖాతాలో ఈ మొత్తం చూపించిందని చెప్పారు. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రయత్ని స్తుండగానే వారు ఈ విషయాన్ని వైరల్ చేసినట్లు బ్యాంకు అధికారి ఆరోపించారు.


## ఐస్‌క్రీం వ్యాపారి తల నరికిన వ్యక్తి.. తెగిన తలను ఇంటికి తీసుకెళ్లాడు



**లక్నో:** ఐస్‌క్రీం వ్యాపారి, ఒక వ్యక్తి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో అతడి తల నరికాడు. తెగిన ఐస్‌క్రీం వ్యాపారి తలను ఇంటికి తీసుకెళ్లాడు. తాపీగా వంట చేసుకోసాగాడు. ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 25 ఏళ్ల ఐస్‌క్రీం విక్రేత బబ్లూ వాటిని అమ్మేందుకు శనివారం యథావిధిగా సైకిల్‌పై పర్సవాల్ గ్రామానికి వెళ్లాడు. స్థానికుడైన 50 ఏళ్ల శంకర్ యాదవ్, అతడి మధ్య వాగ్వాదం జరిగింది.

కాగా, ఆగ్రహించిన శంకర్ యాదవ్, ఐస్‌క్రీమ్ అమ్మే బబ్లూపై కొడవలితో దాడి చేశాడు. అందరూ చూస్తుండగా అతడి గొంతు కోసి తల వేరు చేశాడు. ఆ తర్వాత నరికిన బబ్లూ తలను చేతిలో పట్టుకుని తన ఇంటికి తీసుకెళ్లాడు. తాపీగా వంట చేసుకోవడం ప్రారంభి ంచాడు .మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐస్‌క్రీమ్ అమ్మే బబ్లూను హత్య చేసిన శంకర్ యాదవ్ ఇంటిని వారు చుట్టుముట్టారు. పోలీసులు ఇంటి లోపలకు వెళ్లి చూడగా నిందితుడు వంట చేస్తూ కనిపించాడు. అతడి పక్కనే నరికిన బబ్లూ తల ఉన్నది.పోలీసులు వెంటనే శంకర్ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. బబ్లూ మృతదేహం, తెగిన తలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హతుడు బాబ్లూకు భార్య, ఉన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో 'సర్' తుది జాబితా విడుదల.. మాజీ ఎంపీ పేరు గల్లంతు ఔవర్



**పశ్చిమ బెంగాల్:**పశ్చిమ బెంగాల్‌లో 'సర్' అంశం రాజకీయ వివాదంగా మారిన సంగతి తెలిసిందే. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం అర్హులైన వారి ఓట్లను తొలగిస్తోందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం, శనివారాల్లో సర్ తర్వాత రెండు విడతలుగా ఓటర్ల తుది సవరణ జాబితా విడుదలైంది. ఈ లిస్టులో మాజీ ఎంపీ పేరు గల్లంతవ్వడం విశేషం. లోక్‌సభ మాజీ ఎంపీ తరుణ్ మొం డల్ పేరు ఓటరు జాబితానుంచి గల్లం తైంది. అయితే, ఆయన భార్య పేరు మాత్రం లిస్టులో ఉంది.దక్షిణ హౌరా అసెంబ్లీ నియోజ కవర్గంలోని 279 నెంబర్ బూత్‌లో ఆయన తన ఓటు హక్కును గతంలో కలిగి ఉండేవారు. కానీ, ఇప్పుడు సర్ రివిజన్ తర్వాత ఆయన పేరు జాబితాలోంచి తొలగించింది ఈసీ. తరుణ్ మోండల్ 2009లో పశ్చిమ బెంగాల్‌లో ఎస్‌యూసీఐ నుంచి గెలుపొందారు. అప్పుడు ఆయనకు అటు కాంగ్రెస్, ఇటు టీఎంసీ మద్దతు ఇచ్చింది. దీంతో ఆయన గెలుపొ ందారు. కానీ, ఇప్పుడు ఆయన పేరు ఓటరు జాబితాలోనే లేదు. ప్రస్తుతానికి ఆయన పేరును అండర్ కన్సిడరేషన్ కేటగిరిలో ఉంచారు. 'సర్' అనంతరం సప్లిమెంటరీ ఓటర్ లిస్టును ఎలక్షన్ కమిషన్ శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఇది మూడో జాబితా. అయితే, ఈ జాబితాలో ఎంతమంది పేర్లు తొలగించారు, ఎంతమంది పేర్లు చేర్చారు, మొత్తం ఓటర్ల వివరాలు వంటివి మాత్రం వెల్లడించలేదు.

ఈ లిస్టును అడిషనల్ లిస్టుగా ఈసీ పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లో గత నెలలో సర్ పూర్తైంది. మొత్తంగా ఇప్పటివరకు పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. దీంతో గతంలో 7.66 కోట్లుగా ఉండే ఓటర్ల సంఖ్య తర్వాత 7.08 కోట్లకు చేరింది. తుది సవరణల అనంతరం ఇప్పుడు 7.04 కోట్ల ఓటర్లు కలిగి ఉన్నట్లు ఈసీ తెలిపింది. 60 లక్షల ఓటర్లు జ్యుడీషియల్ స్క్రూటినీ కింద ఉన్నాయి. ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ సంగతి తెలిసిందే.

## శోభాయాత్ర సందర్భంగా.. గాలిలోకి కాల్పులు జరిపిన బీజేపీ ఎమ్మెల్యే



**భువనేశ్వర్:** శోభాయాత్ర సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అందరినీ భయభ్రాంతులకు గురి చేశారు. గన్‌తో గాలిలోకి కాల్పులు జరిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. ఆ ఎమ్మెల్యేతో పాటు ఆయన వ్యక్తిగత భద్రతా అధికారిపై కేసు నమోదు చేశారు. బీజేపీ పాలిత ఒడిశాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం శ్రీరామనవమి సం దర్భంగా బలంగీర్ జిల్లాలో శోభాయాత్ర నిర్వహి ంచారు.కాగా, టిట్లాగఢ్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే నవీన్ కుమార్ జైన్ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ప్యాంటు జేబు నుంచి గన్ తీసి గాలిలోకి కాల్పులు జరిపారు. దీంతో శోభాయాత్రలో పాల్గొన్న వందలాది భక్తులు, స్థానికులు భయాందోళన చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు స్పందించారు. బీజేపీ ఎమ్మెల్యే నవీన్ కుమార్ జైన్‌తో పాటు ఆయన వ్యక్తిగత భద్రతా అధికారి (పీఎస్‌వో) ప్రేమ్‌చంద్ నాగ్‌పై కేసు నమోదు చేశారు. ఆ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పీఎ స్‌వోపై క్రమశిక్షణా చర్యలు తీసు కున్నామని, సస్పెండ్ చేశామని బలంగీర్ ఎస్పీ అభిలాష్ తెలిపారు. ఎమ్మెల్యే భద్రతా విధుల నుంచిఆపీఎస్‌వోను తొలగించినట్లు వెల్లడించారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ లో రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం..




**న్యూఢిల్లీ :**భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ముఖ్యమైన ఆరోగ్య పథకాలలో ఒకటి ఆయు ష్మాన్ భారత్ – ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన ఈ స్కీమ్ ద్వారా అర్హులైన కుటుం బాలకు సంవత్సరానికి 5 లక్షల వరకు క్యాష్ లెస్‌గా (ఉచితంగా) ఆసుపత్రి చికిత్స అందు తుంది. ముఖ్యంగా పెద్ద శస్త్రచికిత్సలు, తీవ్రమైన వ్యాధుల చికిత్సలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దేశంలోని పేద మరియు బలహీన వర్గాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే ఈ పథకం లక్ష్యం.

ఎంత కవరేజ్ లభిస్తుంది ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల వరకు హెల్త్ కవరేజ్ అందిస్తుంది. క్యాష్‌లెస్ పేపర్‌లెస్ ట్రీట్ మెంట్ మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల సంఖ్యకు పరిమితి లేకపోవడం గమనార్హం. ము ందస్తు చికిత్స తర్వాత ఖర్చులు కూడా కవరేజ్‌లో భాగమవుతాయి. చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను రక్షించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది.ప్రభుత్వ ఆస్పత్రులుఎంపానెల్డ్ ప్రైవేట్ ఆస్పత్రులు

దేశవ్యాప్తంగా వేలాది ప్రైవేట్ హాస్పిటల్స్ ఈ స్కీమ్‌లో నమోదు అయ్యాయి. దీంతో మంచి సదుపాయాలతో ఉన్న ఆస్పత్రుల్లో కూడా ఉచితంగా చికిత్స పొందవచ్చు.

## మొబైల్ ఫోన్లు, టీవీ వాడుతున్న బెంగళూరు జైలు ఖైదీలు.. ముగ్గురు సిబ్బంది సస్పెండ్



**బెంగళూరు:** కర్ణాటక రాజధాని బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలు మరోసారి వార్తల్లో నిలిచింది. ఆ జైలులోని ఖైదీలు మొబైల్ ఫోన్లు, టీవీ వాడుతున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ముగ్గురు జైలు సిబ్బందిని సస్పెండ్ చేశారు. బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలు ఖైదీలు విలాసవంతమైన జీవితం గడుతున్నారు. ఖైదీలు మొబైల్ ఫోన్లు వాడటంతో పాటు టీవీ చూస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్ వంటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లను కూడా యాక్సెస్ చేస్తున్నారు. ఐపీల్ క్రికెట్ మ్యాచ్‌లపై కూడా చర్చించుకున్నారు.

కాగా, ఒక హత్య కేసులో రెండున్నర సంవత్సరాలకుపైగా జైలులో ఉన్న ఖైదీలు మార్చి 27న ఈ వీడియోను రికార్డ్ చేశారు. తమకు తెలిసిన బయట వ్యక్తులకు దీనిని షేర్ చేశారు. దీంతో ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు జైలు అధికారులు అప్రమత్తమయ్యారు. ఖైదీల గదుల్లో తనిఖీలు చేశారు. టాయిలెట్ బ్లాక్ సమీపంలోని భూగర్భ పైప్‌లైన్ ప్రాంతంలో మొబైల్ ఫోన్స్ దాచిపెట్టినట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై ముగ్గురు జైలు వార్డెన్లను సస్పెండ్ చేశారు.

కాగా, పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో ఖైదీల అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి గత కొన్ని నెలలుగా కఠిన చర్యలు అమలు చేస్తున్నామని జైలు అధికారులు తెలిపారు. అయితే తమ ప్రయత్నాలను దెబ్బతీయడానికే ఈ వీడియో వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. జైళ్ల డీజీపీ అలోక్ కుమార్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఏదైనా అంతర్గత కుట్ర జరుగుతున్నదా అన్నది కూడా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## చావుకు ముందు సెల్ఫీ వీడియో.. బంధువులకు పంపిన క్షణాల్లోనే విషాదం



**బెంగళూరు :**ఆర్థిక ఇబ్బందులు, మితిమీరిన అప్పులు, విలాసవంతమైన జీవనశైలి వెరసి ఓ యు వకుడు తన కుటుంబ సభ్యులనే చంపేలా ప్రేరేపించాయి. ఆ యువకుడి తప్పుడు ఆలోచన ఓ నిండు కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాయి. బెంగళూరు శివార్లలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మాహత్యాయత్నం చేయగా.. అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన ఇద్దరు మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘటనలో తల్లి, సోదరి అక్కడికక్కడే మరణించగా.. నిందితుడు, అతని మేనల్లుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఈ దారుణ ఘటన వెనుక ఉన్న కారణాలు సామాజికంగా ఆలోచింపజేసేలా ఉన్నాయి.

విషప్రయోగం కాదు.. గొంతుకోసి దారుణం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మోహన్ గౌడ(32) అనే యువకుడు బెంగళూరు రూరల్ పరిధిలో తన తల్లి ఆశ(55), సోదరి వర్షిత(34), ఆమె కుమారుడు మయాంక్(11)తో కలిసి నివసిస్తున్నాడు. తీవ్రమైన అప్పుల బాధ భరించలేక ఈ కుటుంబం సామూహికంగా ప్రాణాలు తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో మోహన్ అతి కిరాతకంగా తన తల్లి, సోదరి, మేనల్లుడి గొంతులను కోశాడు. ఆపై అదే పద్ధతిలో తన గొంతును కూడా కోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ దాడిలో ఆశ, వర్షిత అక్కడికక్కడే మరణించగా.. మోహన్, మయాంక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.బంధువులకు సెల్ఫీ వీడియో.. వెలుగులోకి వచ్చిన ఘటన

ఈ దారుణానికి ఒడిగట్టే ముందు ఆ కుటుంబ సభ్యులు ఓ సెల్ఫీ వీడియోను రికార్డ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అందులో కన్నీళ్లు పెటుకుంటూ వివరించారు. ఈ వీడియోను వారు తమ బంధువులకు పంపారు. వీడియో చూసి దిగ్భ్రాంతికి గురైన బంధువులు వెంటనే వారి ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో వెనుక తలుపు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.

## దేశంలో బెస్ట్ ట్రెక్కింగ్ స్పాట్స్ ఇవే.. లైఫ్ లో ఒక్కసారైనా వెళ్లి రావాల్సిందే



**హైదరాబాద్ :**ఇటీవలికాలంలో చాలా మంది యువత ట్రెక్కింగ్ చేస్తున్నారు. చుట్టూ పచ్చని చెట్లు, అడవులు, ఎత్తైన కొండలు, చెంతనే గలగల ప్రవాహాలు ఇలాంటి మధురమైన వాతావరణం మధ్యలో ట్రెక్కింగ్ చేయడం ఓ మధురమైన అనుభూతి. వారాంతాల్లో.. వేసవి సెలవుల్లో ఇంటిల్లి పాది ట్రెక్కింగ్, నైట్? క్యాంపింగ్?, బోటింగ్? అంటూ ప్రకృతిని ఆస్వాదించడానికి ఔటింగ్? కు వెళ్లాలి అనుకుంటున్నారా..? అయితే భారత్ లో బెస్ట్ ట్రెక్కింగ్ ప్రదేశాలపై ఓ లుక్కేయండి..భారత్ లో ట్రెక్కింగ్ కు అనువైన ప్రాంతాలు చాలానే ఉన్నాయి. అయితే వాటిలో ది బెస్ట్ ట్రెక్కింగ్ స్పాట్స్ అంటే ముందుగా గుర్తొచ్చేవి ఇవే.. లైఫ్ లో ఒక్కసారైనా ఇక్కడికి వెళ్లి రావాల నిపిస్తుంది.. అందులో మొదటిది ఫ్లవర్ వ్యాలీ . ఇది ఉత్తరాఖండ్ లోని హిమా లయ పర్వతశ్రేణిల్లో ఉంది. ఈ అద్భుతమైన ప్రాంతానికి ట్రెక్కింగ్ ద్వారానే చేరుకోవాలి. ఈ ప్రాంతాన్ని వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్ గుర్తించారు.

## తడోబా పులి.. కళ్లు చెదిరే రాజసం. చూస్తే ఒళ్లు గగుర్పొడవాల్సిందే



**న్యూఢిల్లీ :**అడవిలో నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. సూర్యుడు పడమటి కొండల వెనక్కి వెళ్తున్నాడు. ఒక్క సారిగా అడవిలో ఒక వింత ధ్వని.. అది కుక్క అరుపులా ఉందే అని మేమంతా ఆశ్చర్య పోతు ండగా, మా గైడ్ సంతోష్ మాత్రం అప్రమ త్తమయ్యాడు. "ష్‌ష్.. అది ఇక్కడే ఉంది! 100 శాతం చెబుతున్నాను.. పులి ఇక్కడే మన పక్కనే ఉంది" అని నెమ్మదిగా అన్నాడు. ఆ మాట వినగానే మా గుండెల్లో ఒకరకమైన వణుకు, ఉత్కంఠ మొదలైంది.గత రెండు గంట లుగా పులి కోసం కళ్లు కాయలు కాచేలా వెతు కుతున్న మాకు సంతోష్ మాటలు ప్రాణం పోశాయి. అది ఒక 'అలారం కాల్'. పులి తన పరిసరాల్లో ఉందని తెలిసినప్పుడు జింకలు మిగిలిన మందను హెచ్చరించడానికి చేసే శబ్దం అది. "జల్దీ.. జల్దీ ఘుమా!" (త్వరగా వెనక్కి తిప్పు) అని డ్రైవర్ అతుల్‌కు సంతోష్ సం కేతం ఇచ్చాడు. ఇతర సఫారీ జీపుల కంటే ముందే ఆ ప్రాంతానికి చేరుకోవాలనే పరుగు మొదలైంది. దట్టమైన పొదలు, చెట్ల మధ్య ఉన్న ఒక మట్టి మార్గం వద్ద మా జీపు ఆగింది. నిరీక్షణకు ఎక్కువ సమయం పట్టలేదు.. అద్భు తం ఆవిష్కృతమైంది!రాజసం ఉట్టిపడే నడక.. ..పొదల్లోంచి నెమ్మదిగా ఒక పులిపిల్ల బయటకు వచ్చింది. దాని వెంటే దాని సోదరి. సుమారు రెండు నుంచి మూడు ఏళ్ల వయస్సు ఉండే ఆ పులిపిల్లలు, అచ్చం ఒక గుర్రం (పోనీ) అంత ఎత్తులో ఉన్నాయి. వాటి ఒంటిపై ఉన్న నల్లటి చారలు, మెరిసే కళ్లు, భయం లేని నడక చూస్తుంటే అడవి రాజు రాజసం అంటే ఇదేనేమో అనిపించింది. కెమెరా లెన్స్‌లతో ఫోటోలు తీస్తున్న పర్యాటకుల గురించి అవి ఏమాత్రం పట్టించుకోలేదు. ఒకదానికొకటి తోసు కుంటూ, ఆడుకుంటూ మా జీపులకు అతి సమీపంలోకి వచ్చాయి. ఆ క్షణంలో వెచ్చని అటవీ గాలిలో కెమెరా షట్టర్ల 'క్లిక్' శబ్దం తప్ప మరేమీ వినిపించలేదు.గైడ్ సలహా: పులి కళ్లలోకి చూడండి!"పులి మిమ్మల్ని చూసినప్పుడు, దాని కళ్లలోకి స్థిరంగా చూడండి. ఎట్టి పరిస్థితుల్లోనూ సీటులోంచి లేవవద్దు, కూర్చోవద్దు. అప్పుడే మీరు దానికి ఆహారం కాదని అది గుర్తిస్తుంది" అని సంతోష్ రహస్యంగా మాకు వివరించాడు. ఈ పులిపిల్లలు 'ఛోటీ మధు' అనే ఆడపులి సంతానమని, తల్లి పులి సమీపంలోని పొదల్లో దాగి ఉండి తన పిల్లల ఆటలను గమనిస్తూ ఉంటుందని తెలిపాడు. తడోబాలో పులులకు శంభు, వైమాన్, డబ్ల్యూ, కాలర్ వాలీ వంటి పేర్లు కూడా ఉన్నాయని అటవీ అధికారులు తెలిపాం. అత్యాశ లేని వేటగాడు.అటవీ అధికారి సంతోష్ తిపే మాతో మాట్లాడుతూ ఒక గొప్ప మాట చెప్పారు.. "మనుషుల్లాగా అడవి జంతువులకు అత్యాశ ఉండదు. పులికి ఆకలి వేసినప్పుడు మాత్రమే వేటాడుతుంది. కడుపు నిండా ఉంటే తన పక్కనే వేరే జంతువు ఉన్నా అది పట్టించుకోదు." ప్రకృతిలోని ఈ క్రమశిక్షణే అడవిని కాపాడుతోంది. పదేళ్ల క్రితం కేవలం 30 పులులు ఉన్న తడోబాలో, నేడు 190కి పైగా పులులు ఉండటం గమనార్హం.

నాగ్‌పూర్ నుంచి మూడున్నర గంటల ప్రయాణంలో చేరుకోగలిగే తడోబా, దేశంలోని 58 పులి సంరక్షణ కేంద్రాల్లో ఒకటి. ఇక్కడ కేవలం పులులే కాదు.. నివసిస్తున్నాయి.

## అమ్మకు భరోసా.. మూడు దశాబ్దాల ప్రస్థానంలో భారత్ విజయగాథ




**హైదరాబాద్ :**ఒకప్పుడు ప్రసవం అంటే మహిళకు పునర్జన్మ అనేవారు. కానీ నేడు వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆ భయాన్ని పటాప ంచలు చేస్తున్నాయి. భారత దేశంలో ప్రసూతి మరణాల తగ్గుదల ఇప్పుడు కేవలం గణాంక విజయంగానే కాకుండా, దేశ ప్రజారోగ్య వ్యవస్థ సాధించిన ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. గత మూడు దశాబ్దాల్లో మాతృ మరణాల నిష్ప త్తి గణనీయంగా పడిపోవడం, మన ఆరోగ్య విధానాల విజయానికి నిదర్శనం.అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం.. 1990 నుంచి 2023 మధ్య కాలంలో భారత్‌లో ప్రసూతి మరణాలు దాదాపు 80 శాతం తగ్గడం విశేషం. 1990లో ప్రతి లక్ష ప్రసవాలకు సుమారు 500 మంది తల్లులు ప్రాణాలు కోల్పోతుండగా, 2023 నాటికి ఆ సంఖ్య 116కి చేరింది. 2023లో దేశవ్యాప్తంగా సుమారు 24,700 మరణాలు నమో దైనప్పటికీ, గతంతో పోలిస్తే ఇది అద్భుతమైన పురోగతి. నైజీరియా, పాకిస్థాన్ వంటి దేశాలతో పోల్చితే భారత్ నేడు మెరుగైన స్థితిలో ఉంది.మార్పుకు మూలం.. సంస్కరణల బలం..ఈ సానుకూల మార్పు వెనుక దశాబ్దాల కష్టం ఉంది. గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరి ంచిన వైద్య సేవలు, ఆసుపత్రి ప్రసవాల సంఖ్య పెరగడం ఈ విజయానికి పునాది వేసింది. ముఖ్యంగా గర్భిణీలకు ముందస్తు పరీక్షలు, పోషకాహార పథకాలు, అత్యవసర చికిత్స సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల మరణాల ముప్పు తగ్గింది. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నివేదికల ప్రకారం, 2014 నుంచి 2023 మధ్య కాలంలో ఈ తగ్గుదల మరింత వేగంగా ఉండటం గమనార్హం.పురోగతి కనిపిస్తున్నా, కొన్ని రాష్ట్రాలు ఇంకా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగించే అంశం. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో మాతృ మరణాలు కనిష్ఠ స్థాయికి చేరగా, వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరత, అవగాహన లోపం ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ప్రసూతి సమయంలో తలెత్తే అధిక రక్తస్రావం, అధిక రక్తపోటు వంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించగలిగితే మరిన్ని ప్రాణాలను కాపాడవచ్చని నిపుణులు సూచిస్తు న్నారు .2030 లక్ష్యం దిశగా..ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే భారత్ ఇంకా వేగంగా స్పందించాల్సి ఉంది. ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఐపీఎల్2026: చరిత్ర సృష్టించనున్న ముంబై ... తొలి జట్టుగా..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా ఇవాళ(ఆదివారం) ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. వాంఖడే వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ ముంబై తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌లో గెలుపోటములతో సంబంధం లేకుండా ముంబై జట్టు ఓ అరుదైన మైలురాయిని అందుకోనుంది. ఇవాళ ఆడే మ్యాచ్.. ముంబై జట్టుకు 300వ టీ20 మ్యాచ్ కావడం గమనార్హం. తద్వారా 300 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తొలి ఐపీఎల్ ఫ్రాంచైజీగా ముంబై సరికొత్త రికార్డు సృష్టించనుంది.

ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు ఆడిన 299 మ్యాచ్‌లలో 162 విజయాలు,131 ఓటములు నమోదు చేసింది. అలానే నాలుగు మ్యాచ్‌లు టై చేసుకోగా.. రెండు మ్యాచుల్లో ఫలితం తేల్లేదు. ఓవవరాల్‌గా అత్యధిక టీ20లు ఆడిన జాబితాలో ముంబై ఇండియన్స్ మూడో స్థానంలో నిలిచింది. పాకిస్థాన్(303) , సోమర్ెసట్(303) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఐపీఎల్ 2026 ముగిసేనాటికి, అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన జట్టుగా పాకిస్థాన్, సోమర్‌సెట్‌లను ముంబై ఇండియన్స్ అధిగమిస్తుంది. అలానే మరో ఐపీఎల్ రికార్డుపై ముంబై ఇండియన్స్ కన్నేసింది. ఐపీఎల్ జట్లలో గెలుపు శాతం పరంగా చెన్నై(56.67) తొలి స్థానంలో ఉంది. రెండో స్థానంలో ముంబై ఇండియన్స్(54.18) ఉంది. ఈసారి చెన్నైను అధిగమించాలని
ముంబై జట్టు పట్టుదలతో ఉంది.

# వారిపై రెండేళ్ల నిషేధం సరిపోదు.. మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

ఐపీఎల్ ఆరంభానికి ముందు కొందరు విదేశీ ఆటగాళ్లు ప్లేట్ ఫిరాయించడం పరిపాటి అయింది. నిరుడు హ్యారీ బ్రూక్ ఇప్పుడేమే బెన్ డకెట్(దీవఅ ణబఎఎెవ్).. ఇద్దరూ ఇంగ్లండ్ ఆటగాళ్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆఖరి నిమిషంలో హ్యాండిచ్చారు. జట్టు కూర్పు దాదాపు ఖరారైన సమయంలో క్రికెటర్లు 'మేము వైదొలుగుతన్నాం' అని చెప్పడాన్ని ఇక ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అంటున్నాడు. ఆఖరి నిమిషంలో ఏదో సాకు చూపి మేము ఆడలేము అంటూ కూల్‌గా హ్యాండిచ్చే విదేశీ క్రికెటర్లపై రెండేళ్ల నిషేధం సరిపోదని, మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని సన్నీ డిమాండ్ చేస్తున్నాడు.ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు ఏదో కారణంతో వైదొలిగే ఆటగాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని గవాస్కర్ అభిప్రాయ పడుతున్నాడు. ప్రస్తుతం అమలులో ఉన్న శిక్ష వ్యవస్థను సమీక్షించాలని బీసీసీఐకి అతడు సూచించాడు. ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాళ్లు ఆఖరి నిమిషంలో వైదొలిగితే వారిపై రెండేళ్ల నిషేధం విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని గవాస్కర్ డిమాండ్ చేశాడు. మరొకరు



ఇలాంటి పొరపాటు చేయకుండా చూసేందుకు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపాడు.'యాషెస్ సిరీస్‌లో బెన్ డకెట్ బాగా ఆడాడు. ది హండ్రెడ్ వేలంలో అతడికి ఆశించినంత ధర దక్కలేదంటే పరిస్థితి వేరేలా ఉండేది. కానీ, అతడిక మంచి ధర వచ్చింది. అప్పుడు అతడు దేశం తరఫున ఆడడంపై దృష్టి సారించాలని ఫ్రాంచైజీకి చెప్పి ఉండాల్సింది. కానీ, మనోడు అలా చేయలేదు. ఇప్పుడు ఐపీఎల్ ఆడేందుకు దేశం కోసం ఆడాలని ఉందనే సాకు చూపించాడు. కాబట్టి.. ప్రస్తుతం అములో ఉన్న రెండేళ్ల నిషేధం పెద్దగా ఫలితమివ్వడం లేదు. అందుకని ఆటగాళ్లపై ప్రభావం పడేలా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే వారు రెండేళ్ల తర్వాత ఐపీఎల్ ఆడుతూనే ఉంటారు' అని గవాస్కర్ పేర్కొన్నాడు.

నిరుడు మినీ వేలంలో బెన్ డకెట్‌ను రూ.6.25 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఈ విధ్వంసక ఓపెనర్ ఈసారి తమ బ్యాటింగ్ అస్త్రం అవుతాడని ఢిల్లీ యాజమాన్యం భారీ ఆశలు పెట్టుకుంది. కానీ, అతడు మాత్రం 'నాకు ఇంగ్లండ్‌కు ఆడాలని ఉంది. వేసవి సిరీస్ కోసం తాను మానసికంగా, శారీరకంగా సిద్ధంగా ఉండాలని భావిస్తున్నా. అందుకే ఐపీఎల్ నుంచి వైదొలగాలనే కష్టమైన నిర్ణయం తీసుకున్నా. నన్ను క్షమించండి' అని పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే.

# కోహ్లీపై అంబటి కామెంట్స్ ఆ నిర్ణయంలో అర్థమే లేదు

ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో సంచలనాత్మక పునరాగమనం చేశాడు. బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో అతను అజేయ అర్ధసెంచరీతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రికార్డు విజయాన్ని అందించాడు. కోహ్లీ బ్యాటింగ్ ప్రతాపానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 202 పరుగుల భారీ లక్ష్యం చిన్నబోయింది. 15.4 ఓవర్లలో ఆర్సీబీ దీన్ని ఛేదించింది. 200, అంత కంటే ఎక్కువ పరుగులను అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా ఆర్సీబీ సరికొత్త రికార్డు సృష్టించింది.

ఈ విజయంలో విరాట్ కీలక పాత్ర పోషించాడనేది ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఆర్సీబీ మాజీ సహచరుడు, టీమిండియా ఫాస్ట్ బౌలర్ హర్షల్ పటేల్ వేసిన 15వ ఓవర్‌ను భారీ సిక్సర్‌తో ప్రారంభించిన విరాట్ కోహ్లీ.. ఆ తర్వాతి మూడు బంతులకు మూడు ఫోర్లు బాదాడు. అదే ఓవర్ లో ఛాలెంజర్స్ రాయల్ గా విజయాన్ని అందించాడు. 38 బంతుల్లో అయిదేసి చొప్పున ఫోర్లు, సిక్సర్లు కొట్టాడీ రన్ మెషీన్. 69 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఈ బ్యాటింగ్ ప్రదర్శన జట్టుకు ఈ రికార్డుస్థాయి విజయాన్ని తెచ్చిపెట్టింది.

కోహ్లీ ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసలు కురిపించాడు. 37 ఏళ్ల కోహ్లీ ఇంకా అయిదారేళ్ల పాటు టాప్ లెవెల్ క్రికెట్ ఆడగలడని పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి రావాలని సూచించాడు. 100 శాతం ఫిట్ నెస్ తో ఉన్న కోహ్లీలో సుదీర్ఘ కాలం పాటు నిలకడగా మెరుపు ఇన్నింగ్ ఆడే సామర్థ్యం ఉందని వ్యాఖ్యానించాడు. టెస్ట్ ఫార్మట్ నుండి తప్పుకోవాలనే నిర్ణయంలో అర్థం లేదని తేల్చి చెప్పాడు.కోహ్లీ కొన్ని అద్భుత క్రికెటింగ్ షాట్లు ఆడాడని అంబటి రాయుడు గుర్తు చేశాడు. ఏడో ఓవర్‌లో అతను కొట్టిన లాఫ్టెడ్ స్ట్రెయిట్ డ్రైవ్ టోర్నమెంట్ షాట్‌లలో ఒకటిగా నిలుస్తుందని కితాబిచ్చాడు. 10వ ఓవర్‌లో డీప్ స్క్వేర్ లెగ్ మీదుగా సిక్స్‌కు అతను



కొట్టిన ట్రేడ్‌మార్క్ రిస్ట్ ఫ్లిక్ అత్యద్భుతమైనదిగా అభివర్ణించాడు. క్రిక్ ఇన్ఫో కామెంటరీ బాక్సులో అతను మాట్లాడాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి రావాలని కోహ్లీని కోరాడు. ఇదే అభిప్రాయాన్ని మాజీ భారత బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కూడా వ్యక్తం చేశాడు.కోహ్లీ తన కెరీర్ ముగింపు దశలో ఉన్నాడని అనుకోవట్లేదని, ఇంకా అయిదారేళ్ల పాటు నాణ్యమైన క్రికెట్ ఆడగలడని అంబటి రాయుడు చెప్పాడు. అతను టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని, కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించాలని పేర్కొన్నాడు. భారత క్రికెట్‌లో తాను చూసిన అత్యుత్తమ రెడ్-బాల్ కెప్టెన్ కోహ్లీ మాత్రమేనని, ఇప్పుడు
అతను బ్యాటింగ్ చేస్తున్న తీరు చూస్తుంటే, ఓ గొప్ప ప్లేయర్ ను రిటైర్మెంట్ రూపంలో చాలా త్వరగా కోల్పోయామని అన్నాడు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్
ఓటమి తర్వాత కోహ్లీ తన టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికాడు.

# ముంబైని వెంటాడుతున్న 'ఓపెనింగ్ ఫోబియా'.. ఐదో విజయంతో మురిసేనా

ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ప్రతి సీజన్‌లో ఫేవరెట్టే. కానీ, ఈ దిగ్గజ జట్టను ఆరంభ మ్యాచ్ ఫోబియా వెంటాడుతోంది. ప్రతి ఎడిషన్‌లో ఓపెనింగ్ గేమ్ అంటే చాలు ముంబై వణికిపోతుంది. తొలి ఎడిషన్ నుంచి ఇప్పటివరకూ నాలుగే నాలుగు విజయాలు సాధించిన ముంబై.. పంతొమ్మిదో సీజన్‌ను గెలుపుతో మొదలెట్టాలనే పట్టుదలతో ఉంది. లీగ్ దశ మొదటి మ్యాచ్‌లో ఐదో విజయంపై కన్నేసిన హార్దిక్ పాండ్యా సేన ఆదివారం కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తిరుగులేని



జట్లలో ఒకటైన ముంబై ఇండియన్స్ తొలి మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. తమ కంచుకోట వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ముంబై ఢీ కొడుతోంది. ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ మ్యాచ్‌లో ఈ ఛాంపియన్ జట్టుకు గొప్ప రికార్డేమీ లేదు. 2008 ఎడిషన్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన ముంబై.. ఆ తర్వాత వరుసగా నాలుగు సీజన్లలో ఓపెనింగ్ మ్యాచ్‌ను విజయంతో ముగించింద.కానీ, 2013లో కథ మళ్లీ మొదటికొచ్చింది. ఆ ఎడిషన్ నుంచి పద్దెనిమిదో సీజన్ వరకూ అన్నింటా ఓడిపోతూనే ఉంది. కెప్టెన్ మారినా రాత మారలేదు అన్నట్టుగా హార్దిక్ పాండ్యా సైతం ముంబైని ఆరంభ పోరులో గెలిపిం చలేకపోయాడు. మరి.. ఈసారి సొంత మైదానంలో కోల్‌కతాకు అనేది ఆసక్తి రేపుతోంది.


# మళ్లీ రింగ్‌లోకి మణిపూర్ మణిపూస.. ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు సై

భారత బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్‌మళ్లీ రింగ్‌లో అడుగుపెట్టనుంది. వీడ్కోలు పలికిన మణిపూర్ మణిపూస ఇకపై ప్రొఫెషనల్ బాక్సింగ్ చెలరేగాలని భావిస్తోంది. వయో పరిమితి కారణంగా అమెచ్యూర్ బాక్సింగ్ పోటీ పడేందుకు అవకాశం లేనందున ప్రొషెషన్ బాక్సింగ్ మీద కన్నేసినట్టు ఆమె తెలిపింది. ఆదివారం ఫిట్ ఇండియా 67వ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని ధ్రువీకరించింది.మహిళా బాక్సింగ్‌లో లెజెండ్‌గా పేరొందిన మేరీ కోమ్ కొత్త ఇన్నింగ్స్ ఆరంభించనుంది. కొన్నాళ్లుగా బాక్సింగ్‌కు



దూరమైన ఆమె త్వరలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మెరవాలని భావిస్తోందీ ఒలింపిక్ కాంస్య పతక విజేత. 'ఆరుసార్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ గెలుపొందడం చాలా గొప్ప విషయం. వయోపరిమితి కారణంగా దేశం తరఫున అమెచ్యూర్ బాక్సింగ్ ఆడే అవకాశం లేని పరిస్థితి.ఈ సమయంలో నాముందున్న ఆప్షన్ ప్రొఫెషనల్ బాక్సింగ్. ప్రస్తుతం ఈ ఆట గురించి ఆలోచిస్తున్నా. ఈ వయసులోనూ నాలో చేవ తగ్గలేదని ప్రపంచానికి చాటా లనుకుంటున్నా. వయసుతో సంబంధం లేకుండా సాధ్యమైనన్ని రోజులు ఫిట్‌గా ఉండాలని అనకుంటున్నా అని 43 ఏళ్ల మేరీకోమ్ వెల్లడించింది.మహిళా బాక్సింగ్‌లో వెలుగొందింది.


# మా క్లాసెన్ కాకా అన్యాయంగా అవుట్ అయ్యాడ్రా బై



డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ ఐపీఎల్ సీజన్ ను శుభారంభం చేసింది. తన విన్నింగ్ స్ట్రీక్ ను కంటిన్యూ చేస్తోంది. గత ఏడాది ఐపీఎల్ సెమీస్, ఫైనల్స్ గెలిచిన జట్టు ఈ ఏడాది గ్రాండ్ ఓపెనర్ తో వేట మొదలుపెట్టింది. శనివారం రాత్రి బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ను చిత్తు చేసింది. 202 పరుగులను ఊది అవతల పడేసింది.తొలుత బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ తేలిపోయింది. ప్రారంభం నుండీ వికెట్లను కోల్పోతూ వచ్చింది. అయినప్పటికీ 200లకు పైగా పరుగులు చేయగలిగిందంటే టాప్ ఆర్డర్ లో కేప్టెన్ ఇషాన్ కిషన్- 38 బంతుల్లో 80, మిడిలార్డర్ లో హెన్రిచ్ క్లాసెన్- 22 బంతుల్లో 31, లోయర్ మిడిలార్డర్ లో అనికేత్ వర్మ- 18 బంతుల్లో 43 సునామీ బ్యాటింగ్ వల్లే సాధ్య పడింది. ట్రావిస్ హెడ్- 11, అభిషేక్ శర్మ- 7, నితీష్ రెడ్డి- 1, సలీల్ అరోరా- 9, హర్ష్ దుబే- 3, హర్షల్ పటేల్- 0 ఫ్లాప్ అయ్యా రు.ఈ ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్ లోనే క్యాచ్ వివాదం తలెత్తింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ క్లాసెన్ అవుట్ కావడం దీనికి కేంద్రబిందువు అయింది.

# కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్.. అనుష్క ఫ్లయింగ్ కిస్.. వైరల్ అవుతున్న 'విరుష్క' క్యూట్ మూమెంట్

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే అటు బ్యాటింగ్‌తోనూ, ఇటు తన రొమాంటిక్ స్టైల్‌తోనూ కింగ్ కోహ్లీ మరోసారి అందరి మనసులను దోచుకున్నాడు. శనివారం జరిగిన హోరాహోరీ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, కెప్టెన్ ఇషాన్ కిషన్ 80 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ క్రీజులో ఉండటంతో ఆర్‌సీబీ చాలా సులువుగా ఊదేసింది. కేవలం 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఆర్‌సీబీ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగి కేవలం 38 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా, అతనికి తోడుగా దేవదత్ పడిక్కల్ కూడా 61 పరుగులతో అద్భుతంగా రాణించాడు.మ్యాచ్‌లో ఆర్‌సీబీ విజయం ఖరారు కాగానే స్టేడియంలో అందరినీ ఆకట్టుకునేలా ఒక క్యూట్ 'విరుష్క' మూమెంట్ చోటుచేసుకుంది. గెలుపు ఆనందంలో విరాట్ కోహ్లీ తన హెల్మెట్ తీసి, స్టాండ్స్‌లో తన కోసం



ఉత్సాహంగా చీర్ చేస్తున్న భార్య అనుష్క శర్మ వైపు చూస్తూ ముద్దుగా 'ఫ్లయింగ్ కిస్' ఇచ్చాడు. దానికి స్పందనగా అనుష్క కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంతే ప్రేమగా కోహ్లీకి రిటర్న్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చింది. ఈ దృశ్యాన్ని అక్కడే చూశారు.

# రెండేళ్ల నిషేధం సరిపోదు: ఐపీఎల్ మోసగాళ్లపై గవాస్కర్ ఫైర్


ఐపీఎల్ 2026 సీజన్ కొనసాగుతున్న వేళ విదేశీ ప్లేయర్ల వైఖరిపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ముఖ్యంగా ఐపీఎల్ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ.2 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ చివరి నిమిషంలో టోర్నీ నుంచి తప్పుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. బెన్ డకెట్ టోర్నీ ప్రారంభానికి కొద్ది రోజుల ముందే తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేశాడు. ఇంగ్లాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌పై దృష్టి పెట్టాలనే కారణంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. అయితే ఈ ఆకస్మిక నిర్ణయంపై సునీల్ గవాస్కర్ ఘాటుగా స్పందించారు.సునీల్ గవాస్కర్



ఏమన్నారంటే?"బీసీసీఐ విదేశీ ప్లేయర్ల కోసం అమలు చేస్తున్న రెండేళ్ల నిషేధం పద్ధతి సరిగ్గా పని చేయడం లేదు. ఆటగాళ్లపై నిజమైన ప్రభావం చూపేలా మరింత కఠినమైన శిక్షలు ఉండాలి. బెన్ డకెట్ వేలంలో మంచి ధర పలికాడు, తీరా సీజన్ మొదలయ్యే ముందు ఇలా తప్పుకోవడం జట్టు ప్రణాళికలను దెబ్బ తీస్తుంది. కేవలం రెండేళ్లు ఆడకుండా ఆపేస్తే సరిపోదు, వారి ఐపీఎల్ కెరీర్‌పై శాశ్వత ప్రభావం చూపేలా నిబంధనలు మార్చాలి" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు.బెన్ డకెట్ నిర్ణయం వెనుక అసలు కారణం ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ 1-4 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. ఈ సిరీస్‌లో బెన్ డకెట్ కేవలం 20.2 సగటుతో నిరాశపరిచాడు. "ఐపీఎల్ ద్వారా వచ్చే భారీ మొత్తాన్ని వదులుకుని, నాటింగ్ హామ్ షైర్ తరఫున కౌంటీ క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నాను. ఇంగ్లాండ్ తరఫున ఆడటం నాకు ఎంత ముఖ్యమో నిరూపించుకోవడానికి ఇది సరైన మార్గం" అని బెన్ డకెట్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. యాషెస్ సిరీస్ మధ్యలో జరిగిన ఓ పార్టీలో డకెట్ మద్యం మత్తులో కనిపించిన వీడియోలు వైరల్ అయ్యి విమర్శలకు దారితీశాయి. తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి కూడా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్‌కేఎల్ రాహుల్‌తో కలిసి బెన్ డకెట్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తాడని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఆశించింది. ఇప్పుడు ఆయన తప్పుకోవడంతో ఓపెనింగ్ స్లాట్ కోసం మరో ఆటగాడిని వెతకాల్సిన పరిస్థితి ఏర డింది. గతేడాది కూడా పలువురు విదేశీ ప్లే యర్లు వ్యక్తిగత కారణాలతో చివరి నిమిషంలో తప్పుకోవడంతో బీసీసీఐ నియమాన్ని తీసుకొచ్చింది.

# కొంప మునిగిందక్కడే టర్నింగ్ పాయింట్

డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ ఐపీఎల్ సీజన్ ను శుభారంభం చేసింది. తన విన్నింగ్ స్ట్రీక్ ను కంటిన్యూ చేస్తోంది. గత ఏడాది ఐపీఎల్ సెమీస్, ఫైనల్స్ గెలిచిన జట్టు ఈ ఏడాది గ్రాండ్ ఓపెనర్ తో వేట మొదలుపెట్టింది. శనివారం రాత్రి బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ను చిత్తు చేసింది. 202 పరుగులను ఊది అవతల పడేసింది.బ్యాటింగ్ లో పడుతూ లేస్తూ 200 పరుగుల మార్క్ ను దాటినప్పటికీ.. బౌలర్లు సన్ రైజర్స్ ను నిలువునా ముంచారు. పాట్ కమ్మిన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల బౌలింగ్ డిపార్ట్ మెంట్ అత్యంత బలహీనంగా తయారైందనే విషయం ముందుగా తెలిసినప్పటికీ..



అందులో ఉన్న లోపాలను కనీసం సరిదిద్దుకోలేకపోయిందా టీమ్. రాయల్ ఛాలెంజర్స్ పటిష్టమైన బ్యాటింగ్ ప్రదర్శన ముందు తేలిపోయింది. బౌలింగ్ విభాగం బలహీనకావడం, సమన్వయం లేని ఆటతీరు ఈ పరాజయానికి ప్రధాన కార ణాలు 202 పరుగుల లక్ష్య ఛేదనలో ఆర్సీబీ అద్భుతంగా ఆకట్టు కున్నారు.

# ‘కల్కి 2’ షూటింగ్‌లో భైరవ ఎంట్రీ ఎప్పుడు.. ఆ 20 నిమిషాలకి గూస్‌బంప్స్ గ్యారెంటీ

పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ చిత్రాల్లో కల్కి 2 ఒకటి. ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ దశలో వేగంగా ముందుకెళుతుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, లోకనాయకుడు కమల్ హాసన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొన్నట్టు సమాచారం. వీరి సీన్స్ పూర్తి అయిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి ప్రభాస్ ఎప్పుడు సెట్స్‌లోకి అడుగుపెడతాడన్న దానిపై నిలిచింది. తాజా సమాచారం ప్రకారం, ‘డార్లింగ్’ ప్రభాస్ ఏప్రిల్ 10 నుంచి షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన పాత్ర ‘భైరవ’కు సంబంధించిన కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు. ఈ షెడ్యూల్ ఎన్ని రోజులు కొనసాగుతుందో మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇక ప్రభాస్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నాడు.



దర్శకుడు హను రాఘవపూడి, అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వాల్లో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఆయన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల మధ్య సమన్వయం చేసుకుంటూ ‘కల్కి 2’ షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ ఎపిక్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం సృష్టించిన హైప్‌ను మించి సీక్వెల్ ఉండబోతుందనే నమ్మకంతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ పూర్తి స్థాయిలో షూటింగ్‌లోకి ఎంటర్ అయిన తర్వాత ‘కల్కి 2’ మరింత వేగం అందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. డెప్త్ తక్కువగా ఉందని మొదటి భాగంపై కొంతమంది అభిప్రాయపడిన నేపథ్యంలో, ఇప్పుడు కల్కి 2లో ఆ లోటును భర్తీ చేసేలా భారీ స్థాయిలో మహాభారత ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సీక్వెల్‌లో దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగే మహాభారత ఘట్టాలు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. మొదటి భాగంలో కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే చూపించిన కురుక్షేత్ర యుద్ధం సన్నివేశాలు, ఈసారి మరింత విస్తృతంగా, గ్రాండ్‌గా తెరపై ఆవిష్కరించబోతున్నారని టాక్. ముఖ్యంగా అశ్వత్థామ శాపం, కర్ణుడు వీరత్వం, శ్రీకృష్ణుడు వ్యూహాలు వంటి కీలక అంశాలను ఈ ఎపిసోడ్‌లో చూపించనున్నట్లు సమాచారం. పురాణ కథనాలను ఆధునిక సైన్స్ ఫిక్షన్‌తో మేళవించిన తీరు భారతీయ సినీ చరిత్రలో కొత్త ట్రెండ్‌ను సృష్టించవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# గ్లోబల్ స్టేజ్‌పై మెరిసిన ప్రియాంక చోప్రా ... హాలీవుడ్ పాప్ స్టార్ పట్టించుకోలేదంటూ ట్రోలింగ్

ప్రపంచ వేదికలపై భారతీయులు సత్తా చాటుతుంటే గర్వపడాల్సిన సమయంలో, వారినే తక్కువ చేయాలనే ధోరణి ఎంతవరకు సమంజసం అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా. ఇటీవల మిలన్లో జరిగిన ప్రతిష్టాత్మక బల్గారీ జ్యువెలరీ ఈవెంట్‌లో ప్రియాంక తన స్టైల్, గ్రేస్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ వేడుకలో తీసిన ఒక వీడియోను ఆధారంగా చేసుకుని, హాలీవుడ్ పాప్ స్టార్ దువా లిపా ఆమెను పట్టించుకోలేదంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. ఈ ట్రోలింగ్‌పై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ విశ్వాస్ వర్మ తీవ్రంగా స్పందించారు. “ఒక భారతీయుడు విదేశాల్లో విజయాన్ని సాధిస్తే మనం ప్రోత్సహించాలి. కానీ మనవాళ్లే ప్రియాంక స్థాయిని ప్రశ్నిస్తూ




విమర్శించడం బాధాకరం” అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రియాంక ఫొటోలు, వీడియోలను వాడుకుని మిలియన్ల వ్యూస్ సంపాదించే పాపరాజీ పేజీలు కూడా ఆమెను అవమానించే విధంగా పోస్టులు చేయడం “విషపూరితమైన మనస్తత్వం”కి నిదర్శనమని ఆయన విమర్శించారు. విశ్వాస్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలకు మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఈ వీడియోను ప్రియాంక చోప్రా స్వయంగా లైక్ చేయడం గమనార్హం. అలాగే ప్రముఖ నటి రవీనా టాండన్, హర్లీన్ సేథి కూడా ఈ వీడియోకు మద్దతు తెలపడం ద్వారా ట్రోలింగ్‌కు వ్యతిరేకంగా నిలిచారు. ప్రియాంక చోప్రా ప్రస్తుతం బల్గారీ బ్రాండ్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్నారు. అంటే ఆమె కేవలం ఈవెంట్‌కు హాజరైన అతిథి మాత్రమే కాదు, ఆ బ్రాండ్‌కు ముఖచిత్రం. అదే వేదికపై అన్నా హతావే, జేక్ గిలెన్‌హాల్ వంటి హాలీవుడ్ అగ్ర తారల సరసన సమాన హోదాలో నిలిచారు. ఇలాంటి స్థాయిలో ఉన్న వ్యక్తిని గుర్తింపు లేని వ్యక్తి గా చూపించే ప్రయత్నాలు ఆమె సాధించిన విజయాలను అవమానించడమేనని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. 2015లో క్వాంటికోతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ప్రియాంక, తర్వాత ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల ది బ్లఫ్ చిత్రంలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం తన భర్త నిక్ జోనాస్, కుమార్తె మాల్తీ మేరీతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ప్రియాంక, ప్రపంచ వేదికలపై భారతీయుల ప్రతిష్టను పెంచుతున్నారు.

# అఖిల్ ‘లెనిన్’లో డబుల్ క్లైమాక్స్ ట్విస్ట్ ... ఏది ఫైనల్ అవుతుందోనని అందరిలో ఆసక్తి




యువ హీరో అక్కినేని అఖిల్ తన తాజా చిత్రం లెనిన్‌తో కెరీర్‌లో మంచి హిట్ అందుకోవాలని చూస్తున్నారు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా, సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. ఈ సినిమాలో రెండు వేర్వేరు క్లైమాక్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. మొదటి క్లైమాక్స్ పూర్తిగా మాస్ ఎలిమెంట్స్‌తో నిండిపోయి, హీరోయిజాన్ని ఎలివేట్ చేసే విధంగా ఉంటుందట. అభిమానులకు కావాల్సిన అన్ని కమర్షియల్ అంశాలు ఇందులో ఉంటాయని టాక్ వినిపిస్తోంది. ఇక రెండో క్లైమాక్స్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. కథలో ఊహించని ట్విస్ట్‌తో పాటు హీరో పాత్రలో గ్రే షేడ్ కనిపించేలా డిజైన్ చేశారట. ముఖ్యంగా హీరో తీసుకునే నిర్ణయం ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుందని, అదే సమయంలో ఈ ముగింపులో సీక్వెల్‌కు హింట్ కూడా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు క్లైమాక్స్‌లలో చివరకు దేనిని ఫైనల్‌గా ఎంపిక చేస్తారో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. టెస్ట్ స్క్రీనింగ్‌ల తర్వాత లేదా ప్రేక్షకుల అభిరుచిని బట్టి మేకర్స్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో, ముఖ్యంగా చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. అఖిల్–భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే లవ్ సీన్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెబుతున్నారు. ఇక ఈ సినిమాపై అఖిల్ భారీ ఆశలు పెట్టుకున్నాడు. గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ అతని కెరీర్‌కు కీలకంగా మారింది. సినిమా అవుట్‌పుట్ చాలా నమ్మకంగా చెబుతోంది.

# గోదారోళ్ల మర్యాదకు ఫిదా అయిపోయా... ఇప్పుడు నేను తెలుగమ్మాయినే

**-నయన్ సారిక**

నిహారిక కొణిదెల నిర్మాణంలో, సంగీత్ శోభన్ హీరోగా వస్తున్న ‘రాకాస’ చిత్రంపై నయన్ సారిక చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా గురించి ఆమె మాట్లాడుతూ.. “ఇది కేవలం ఒక సినిమా కాదు, అదొక అద్భుతమైన ఫాంటసీ ప్రపంచం. ఇందులో నా పాత్ర చందమామ కథల్లోని యువతిలా చాలా స్వచ్ఛంగా ఉంటుంది” అని పేర్కొంది. దర్శకురాలు మానస శర్మ తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించారని, ఈ చిత్రంలో ఎమోషన్స్ పండించడానికి చాలా స్కోప్ ఉందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. గ్లామర్ కంటే కథకే ప్రాధాన్యతనిచ్చే నయన్, ఈ చిత్రంలో తన లుక్ చాలా నేచురల్‌గా ఉంటుందని చెప్పింది. నయన్ సారిక కెరీర్ గ్రాఫ్ పరిశీలిస్తే ఆమెను ‘గోల్డెన్ లెగ్’ అని పిలవడంలో అతిశయోక్తి లేదు. గోదావరి నేపథ్యంలో తెరకెక్కిన ‘ఆయ్’ సినిమాలో హీరోయిన్‌గా నటించి ఆమె గోదారి యాసను పలికించి అందరినీ మెప్పించింది. కిరణ్



అబ్బవరం సరసన నటించిన ‘క’ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకోవడమే కాకుండా నటిగా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. శ్రీవిష్ణుతో ‘విష్ణు విన్యాసం’ చేసి తన ఖాతాలో మరో సక్సెస్‌ను చేర్చుకుంది. ఈ విజయాల వెనుక తన కష్టం కంటే అదృష్టమే ఎక్కువ ఉందని వినమ్రంగా చెప్పే నయన్, సినిమాల సంఖ్య కంటే తాను చేసే పాత్రకు ఇచ్చే న్యాయమే ముఖ్యమని నమ్ముతుంది.

మహారాష్ట్రకు చెందిన అమ్మాయి అయినప్పటికీ తెలుగు భాషపై నయన్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. ప్రారంభంలో డైలాగ్స్ చెప్పడం కష్టమైనా, ఇప్పుడు తెలుగును అర్థం చేసుకుంటూ సొంతంగా చేస్తోంది.

# తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా విజయ్ నిర్ణయం.. డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్

దేశవ్యాప్తంగా ప్రస్తుతం తమిళనాడు రాజకీయాలపై ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు ప్రధాన శక్తుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ముఖ్యంగా ఎం.కే. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే, అన్నాడీఎంకే మరియు తమిళగ వెట్రి కళగం మధ్య పోరు రసవత్తరంగా మారింది. ఈ నేపథ్యంలో టీవీకే అధినేత విజయ్ తమ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తూ కీలక ప్రకటనలు చేశారు. చెన్నైలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, తాను రెండు నియోజకవర్గాలైన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రకటనల కంటే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది ఆయన తీసుకున్న



ఒక ప్రత్యేక నిర్ణయం. గత 30 ఏళ్లుగా తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజేంద్రన్‌కు కృతజ్ఞతగా, ఆయన కుమారుడు శబరినాథన్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. చెన్నైలోని విరుగం పాక్కం నియోజకవర్గం నుంచి శబరినాథన్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. వేదికపై ఈ ప్రకటన చేయగానే రాజేంద్రన్, శబరినాథన్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. విజయ్‌ను హత్తుకుని, ఆయన పాదాలపై పడుతూ తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ దృశ్యం సభలో ఉన్న వారిని కదిలించింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, “మా పార్టీ సామాన్య ప్రజలకు అవకాశం ఇస్తుంది. వారసత్వ రాజకీయాలకు, డబ్బు ఆధారిత రాజకీయాలకు మా వద్ద స్థానం లేదు. చదువుకున్న యువతకు పెద్దపీట వేస్తున్నాం” అని స్పష్టం చేశారు. విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆయన నాయకత్వ శైలిని ప్రతిబింబిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్యకర్తలు కూడా “లీడర్ అంటే ఇలా కురిపిస్తున్నారు.

# చాలా హాట్‌గా, బోల్డ్‌గా.. కాక్‌టెయిల్ 2పై కృతిసనన్


తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్ మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం



ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అడజానియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే పెరిగిపోతున్నాయి.

# ‘సైరాట్’ దర్శకుడితో విజయ్ వర్మ ‘మట్కా కింగ్’.. టీజర్ రిలీజ్


వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా సిరీస్ ‘మట్కా కింగ్’ విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 1960ల నాటి ముంబై



నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. ఒక సాధారణ కాటన్ ట్రేడర్.. అప్పట్లో ముంబైని షేక్ చేసిన ‘మట్కా’ సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు, ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయి అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సిరీస్ రూపొందింది. ఇందులో విజయ్ వర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు. ‘సైరాట్’ సినిమా డైరెక్టర్ నాగరాజ్ మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది.

# బాలయ్య గోపీచంద్ మలినేని మూవీలో బోల్డ్ భామ... పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై పెరిగిన అంచనాలు

చీదీఖ 111 । టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో ఒకటైన నందమూరి బాలకృష్ణ -- గోపీచంద్ మలినేని జోడీ మరోసారి కలిసి వస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన తాజా అప్డేట్ మరింత హైప్‌ను పెంచుతోంది. ఈ చిత్రంలో బోల్డ్ బ్యూటీ లక్ష్మీ రాయ్ కీలక పాత్రలో నటించనున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఎంపికైన విషయం తెలిసిందే. ఇప్పుడు లక్ష్మీ రాయ్ చేరికతో సినిమాకు గ్లామర్‌తో పాటు కథలో కొత్త మలుపు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, లక్ష్మీ రాయ్ పాత్ర సినిమా సెకండ్ హాఫ్‌లో ఎంట్రీ




ఇస్తుందని, కథను మలుపుతిప్పేలా బలమైన ప్రాధాన్యతతో ఉండనుందని తెలుస్తోంది. గతంలో ‘అధినాయకుడు’ చిత్రంలో బాల కృష్ణతో కలిసి నటించిన లక్ష్మీ రాయ్, మరోసారి ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాను నిర్మాత సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. సంగీత బాధ్యతలను ఎస్ థమన్ నిర్వహి స్తున్నారు. ఇక ఈ సినిమా గురించి దర్శకుడు గోపీచంద్ మలినేని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, “గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్... ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉం టుంది” అంటూ భారీ అంచనాలు రేకెత్తించారు. బాలకృష్ణతో మరోసారి పని చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ చిత్రం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో 111వ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ సినిమా, కథ, టెక్నికల్ వాల్యూస్, స్టార్ కాస్ట్ అన్నీ కలిసి ఒక భారీ విజువల్ టాక్.

# నవ్వుల విందుతో వచ్చేస్తున్న మలయాళ బ్లాక్ బస్టర్ ‘వాళ 2’.. ఆకట్టుకుంటున్న ట్రైలర్

గత ఏడాది మలయాళంలో సూపర్ హిట్ అయిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ ‘వాళ’ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘వాళ 2’ ఈ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. హ్యూమర్, ఎమోషన్స్ మరియు ఫ్రెండ్‌షిప్ కలబోతగా కట్ చేసిన ఈ ట్రైలర్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సరికొత్త కథనంతో వస్తున్న ఈ సీక్వెల్ ట్రైలర్‌లో ప్రముఖ దర్శకుడు అల్ఫోన్స్ పుత్రెన్ (ప్రేమమ్ ఫేమ్) పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించి సర్‌ప్రైజ్ చేశారు.




అంతేకాకుండా ఆయన దర్శకత్వం వహించిన క్లాసిక్ మూవీ ‘ప్రేమమ్’పై వచ్చే కొన్ని ఫన్నీ డైలాగులు ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి విపిన్ దాస్ రచన అందించగా, సావిన్ ఎస్.ఏ. దర్శకత్వం వహించారు. ఇందులో హాషిర్, అజిన్ జాయ్, వినాయక్, అల్ఫోన్స్ పుత్రెన్, సుధీష్ తదితరులు కీలక పాత్రల్లో నటించగా, అంకిత్ మీనన్ సంగీతాన్ని సమకూర్చారు. ఈ చిత్రం ఏప్రిల్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మొదటి భాగంలాగే ఈ సీక్వెల్ కూడా యువతను పెద్ద ఎత్తున అలరిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567